



# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

సోమవారం, 15 డిసెంబర్ 2025

అనంతపురం
శ్రీ సత్యసాయి

పేజీలు 12





## " విద్యుత్ ఆదాలో గుంతకల్లు రైల్వే డివిజన్ కు రాష్ట్రపతి అవార్డు.."

- కేంద్రంచే జాతీయ విద్యుత్ పరిరక్షణ అవార్డులు కైవసం చేసుకున్న రాయచూరు రైల్వే స్టేషన్...


గుంతకల్లు రైల్వే, మేజర్ న్యూస్: దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు విద్యుత్ నిర్వహణ విభాగానికి ప్రతిష్టాత్మకమైన రాష్ట్రపతి, కేంద్ర ప్రభుత్వం అవార్డులు లభించాయి. జాతీయస్థాయిలో విద్యుత్, ఇంధనం,శక్తిని పొదుపు పాటించే రాష్ట్రాలకు, విభాగాలకు కేంద్ర ప్రభుత్వం ప్రోత్సాహకాలను కల్పిస్తుంది. ఇందులోభాగంగా దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజనల్ కేంద్రంలోని డీజిల్ ట్రాక్షన్ ట్రైనింగ్ సెంటర్ (డిటిటిసి), హాస్టల్ భవనాల విభాగంలో విద్యుత్ ను ఆదాచేయడంలో జాతీయ స్థాయిలోనే ప్రథమస్థానంలో నిలిచాయి. అలాగే రైల్వే స్టేషన్ విభాగంలో గుంతకల్లు రైల్వే డివిజన్ పరిధిలోని రాయచూరు రైల్వేస్టేషన్ విభాగంలో ప్రథమస్థానంలో నిలిచింది. ఈనేపథ్యంలో ఆదివారం న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్ లో జరిగిన కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నుండి గుంతకల్లు డి టి సి సి తరపున రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాత్సవ, కేంద్ర విద్యుత్ శాఖమంత్రి మోహన్ లాల్ ఖత్తార్ నుంచి గుంతకల్లు డివిజన్ రాయచూరు స్టేషన్ తరపున డి ఆర్ ఎం చంద్రశేఖర్ గుప్తా, సీనియర్ డి ఇ ఇ (మెయిన్ టైనెన్స్) యం.శ్రీనిభాస్ లు పురస్కారాలను అందుకున్నారు.

03 పేజీలో

# ఉచితాలతో.. రైతన్నల రాత మారుతోందా..!



- రైతులకు శాశ్వత ప్రయోజనం కల్పించడంలో ప్రభుత్వాలు వి"ఫలం"
- పండించిన పంటకు దళారుల బెడద
- పేపర్లకే పరిమితం అయిన గిట్టుబాటు ధరల ప్రకటనలు...
- అట్టడుగుకు చేరిన అరటి రైతు పరిస్థితి..!
- సినిమాలలో డైలాగులకే పరిమితమైన రైతన్న గాంభిర్యం



ఎన్నికల అప్పుడు వారికి సమస్యలు గుర్తుకు వస్తాయి...!

బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ : పేదల తలరాతను దేశభవితను మార్చటానికి గొప్ప అవకాశం ఎన్నికల్లో ప్రజలు కట్టపెట్టే అధికారం ప్రజలకు శాశ్వత ప్రయోజనం చేకూర్చడం వదిలేసి ప్రభుత్వాలు తాత్కాలిక లబ్ధి కలిగించే పథకాలతో ఏమారుస్తున్నాయి. దానివల్ల సామాన్యుల బ్రతుకులు మారటంలేదు. ముఖ్యంగా ఏపీలో మౌలిక వసతుల కల్పన లో ప్రజల జీవితాలు మరింత నరకప్రాయంగా మారాయి. దేశానికి స్వాతంత్రం లభించిన 75 సంవత్సరాలలో వివిధ రాజకీయ పార్టీలు అధికారంలోకి వచ్చి పాలన సాగించాయి. అయితే ఇప్పటికే భారత్ లో 28శాతం మంది నిరక్షత లో ఉన్నారు. త్రాగడానికి మంచినీరులేని గ్రామాలు 30 శాతం ఉన్నాయి గ్రామీణులు వైద్యం కోసం పది నుండి 15 కిలోమీటర్ల దూరం వాగులు వంకలు దాటు కుంటూ వెళ్ళవలసిన దుస్థితి కొన్నిచోట్ల నెలకొంది. అయినప్పటికీ వర్షాకాలంలో పట్టణాలలో కొన్నిచోట్లు ప్రజలు రోజుల తరబడి వరద నీటిలో చిక్కుకుపోవాల్సి వస్తుంది.

ఎన్నికలు వచ్చినప్పుడే ఇలాంటి సమస్యలు ఉన్న పాలకులకు గుర్తుకు వస్తాయి. 75 సంవత్సర ములు స్వాతంత్రం ప్రస్థానంలో దేశం సాధించింది ఏమీ లేదా అంటే ప్రైవేటు రంగం వెలిగిపోతుంది. సరళీకృత హర్షిక విధానాల తరువాత దేశంలో ప్రైవేట్ రంగం ఆకాశమే హద్దుగా ఎదిగింది. పర్యావరణ స్థానంగా విద్య వైద్య రంగాల్లో నేడు ప్రైవేట్ రంగమే దూసుకెళుతుంది.

03 పేజీలో

# రయ్....రయ్.. బస్టాండ్ కు వెళ్లొద్దు



- హయ్యర్ బస్సులు హై రేంజులో మోసం
- నిబంధనలకు తూట్లు పొడుస్తూ బస్సులు తిప్పుతున్న వైనం
- రాత్రి 7 గంటలు దాటితే ధర్మవరం బస్టాండ్ వైపు చూడని పుట్టపర్తి బస్సులు
- పగలు సైతం బస్సులో ఫుల్ గా ప్రయాణీకులుంటే ... ధర్మవరం బస్టాండ్ కు.. నో
- ఒకేసారి 3నుంచి4 బస్సులు తిప్పుతూ
- మిగిలిన సమయాల్లో బస్సులు లేక నరక యాతన
- బస్సు ఓనర్లతో ఆర్టీసీ అధికారులు కుమ్మక్కు?

శ్రీసత్యసాయిజిల్లాప్రతినిధి మేజర్ న్యూస్:

అంతా...ప్రభుత్వం చెప్పినట్లే వినాలా... ఎవరు... ఫ్రీ... బస్సులు పెట్టామన్నారు... ఐ డోంట్ కేర్... మన పని మనదే... ఇప్పటికే ఉన్న ప్రయాణీకులు చాలు అని అనుకున్నట్లుంది. పుట్టపర్తి ఆర్టీసీ డిపో సిబ్బంది. వారు బస్సులు తిప్పడాన్ని బట్టి చూస్తుంటే వారి ఆలోచన అక్షరాలా నిజమనిపిస్తూ... అన్నంత పనే చేసేస్తున్నారు. పుట్టపర్తి- అనంతపురం వెళ్లే ఆర్టీసీ బస్సులు ధర్మవరం బస్టాండు వైపు కన్నెత్తి చూడకుండా రయ్.. రయ్.. అనంతపురం లేదా పుట్టపర్తికి దూసుకెళ్తున్నారు. పుట్టపర్తి ఆర్టీసీ నిర్లక్ష్యం కారణంగా ప్రయాణికులు పడుతుందా బాధలు అంత ఇంత కాదు.... ఇంత జరుగుతున్న ధర్మవరం, పుట్టపర్తి అధికారులు పట్టించుకోకపోవడం వెనుక వారి నిర్లక్ష్యం ఏమిటో కళ్లకు కట్టినట్లు కనిపిస్తోంది.

03 పేజీలో






## ఎల్ ఎం ఆర్ సూపర్ మస్కా..

అనుమతులు లేకుండా సెల్లార్ తో సహా బహుళ అంతస్తుల నిర్మాణం..

నోటీస్ కు మాత్రమే పరిమితమైన 42వ సచివాలయ ఉద్యోగులు

చోద్యం చూస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారులు...

మిగతా 03



## కన్నులపండుగగా కనకదాసు జయంతి వేడుకలు

**కుందుర్పి, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఎర్రగుంట గ్రామంలో ఆదివారం కనకదాసు జయంతి వేడుకలు కనుల పండుగ నిర్వహించారు. ప్రతి సంవత్సరం ఆనవాయితీగా కురుబలు నిర్వహించే కనకదాసు జయంతోత్సవాలలో భాగంగా ఆదివారం ఉదయం అనేక మంది మహిళలు పూర్ణ కుంభాలతో ప్రధానవీధుల గుండా కనకదాసు చిత్రపటాన్ని ఊరేగించారు .అనంతరం గ్రామంలో గోరవేయులకు పాలుపోసే కార్యక్రమం, గురవయ్యలు ప్రదర్శించిన పలువిన్యాసాలు ప్రజలను బాగా ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా అనేకమంది కురుబ కులస్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని కనకదాసు జయయోత్సవాలను విజయవంతం చేశారు.

## భైరవానితిప్ప ప్రాజెక్ట్ సాగునీటి విడుదల తేదీ వాయిదా

**గుమ్మగట్ట, మేజర్ న్యూస్:** గుమ్మగట్ట మండలం లోని భైరవాని తిప్ప ప్రాజెక్టు



కింద ఆయకట్టుకు సాగునీటి విడుదల తేదీ వాయిదా వేసినట్లు డీఈఈ గీతాలక్ష్మి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 15న నీరు విడుదల చేయాలని ముందుగా నిర్ణయించారు. అయితే కాలవల పూడిక తీత పనులు జరుగుతున్నందున నీటి సంఘాల అభ్యర్థన మేరకు నీటి విడుదల తేదీ డిసెంబర్ 21కి పొడిగించినట్లు వెల్లడించారు. రైతులు ఈ విషయం దృష్టిలో ఉంచుకుని సహకరించాలని కోరారు.

## డిసెంబర్ 16వ తేదీన జిల్లా ఖోఖో జట్ల ఎంపిక

**జిల్లా పురుషులు, మహిళలతో పాటు జూనియర్ బాల బాలికలకు అవకాశం**

**ఎస్ కె ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు హాజరుకావాలని పిలుపు**

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** స్థానిక ఎస్.కె ప్రభుత్వ ఉన్నత పాఠశాల కేంద్రంగా డిసెంబర్ 16వ తేదీన (మంగళవారం) ఉదయం 10 గంటల నుంచి జిల్లా పురుషులు, మహిళలతో పాటు జూనియర్ బాల బాలికల జిల్లా ఖో ఖో జట్ల ఎంపిక జరగనున్నట్లు ఖో ఖో జిల్లా అసోసియేషన్ కార్యదర్శి నిరంజన్ రెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు మారుతి ప్రసాద్, టి. ప్రభాకర్, పుల్లా రాఘవేంద్ర తెలిపారు. జిల్లా అసోసియేషన్ కార్యదర్శి నిరంజన్ రెడ్డి ఆదివారం ఖో ఖో జట్ల ఎంపిక వివరాలను వెల్లడించారు. ఆసక్తి కలిగిన క్రీడాకారులు జనన ధ్రువీకరణ, ఆధార్ కార్డు ధ్రువీకరణ పత్రాలను వెంట తీసుకురావాలని గుర్తు చేశారు. ఎంపికైన జిల్లా జూనియర్ బాల బాలికల జట్లు డిసెంబర్ 18వ తేదీ నుంచి 20వ తేదీ వరకు ప్రకాశం జిల్లా జై పంగలూరులో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారని, అదేవిధంగా సీనియర్ పురుషులు, మహిళల జిల్లా జట్లు ఈ నెల 24 నుంచి 26వ తేదీ వరకు గుడివాడ లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో జిల్లా జట్లు పాల్గొంటారని ఆంధ్ర ఖో ఖో అసోసియేషన్ ఉపాధ్యక్షులు పుల్లారెడ్డి తెలిపారు.

## రామసాగరం గ్రామంలో విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లలో రాగి వైర్ చోరీ



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని రామసాగరం గ్రామంలో శనివారం రాత్రి వ్యవసాయ తోటలలోని విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ లలో శనివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు రాగి వైర్ ను దోచుకెళ్లారు. రైతులు తెలిపిన వివరాలు మేరకు రామ సాగరం గ్రామంలో మూడు ట్రాన్స్ఫార్మర్ల ధ్వంసం చేసి ట్రాన్స్ఫార్మర్లోని కాపర్ వైర్ ను ఎత్తుకు వెళ్ళినట్లు తెలిపారు. వీటిలో ఒకటి ప్రభుత్వం చెందిందని, మరో రెండు రైతులకు చెందినవి అన్నారు. ఒక్కొక్క ట్రాన్స్ఫారంలో రూ.40వేలు విలువ చేసే రాగి వైరు ఉంటుందని రైతులు పోలీసులకు, విద్యుత్ అధికారులు ఫిర్యాదు చేశారు. ట్రైనీ ఎస్సై మహేష్, సిబ్బంది నాగభూషణం వెళ్లి సంఘటన స్థలాన్ని పరిశీలించారు.

## ఫిజియోథెరపీతో ఉజ్వల భవిష్యత్తు

**డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య వర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ చంద్రశేఖర్**

**అత్యంత ఘనంగా కస్తూరి ఫిజియోథెరపీ కళాశాల 20వ స్నాతకోత్సవం**

**అనంతపురం, మేజర్ న్యూస్ :** అనంతపురం కస్తూరి కాలేజ్ ఆఫ్ ఫిజియోథెరపీ 20 వ గ్రాడ్యుయేషన్ వేడుకల కు ముఖ్య అతిథిగా డా. ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ డా. చంద్రశేఖర్ గారు హాజరై ఫిజియోథెరపీ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ రోగాన్ని నయం చేయడంలో ఫిజియోథెరపీల పాత్ర ఎంతో కీలకమని, ఫిజియోథెరపీ వలన అత్యంత వేగవంతంగా కొన్ని జబ్బులలో వ్యాధిగ్రస్తులకు ఉపశమనం కలిగి ఆరోగ్యవంతులవుతారని తెలిపారు. 25 సంవత్సరాల పాటు అనంతపురం లో ఫిజియోథెరపీ వైద్య విద్యను అందిస్తు ఫిజియోథెరపీ సేవలను అనంతనగరంలోని ప్రజలకు చేరువు చేస్తున్న కస్తూరి ఫిజియోథెరపీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ప్రహ్లాద, యాజమాన్యం సెక్రెటరీ డాక్టర్ సుదర్శన్, కరస్పాండెంట్ చంద్రశేఖర్, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బందిని, విద్యార్థుల ప్రతిభను ప్రత్యేకంగా అభినందించారు. ఆంధ్రప్రదేశ్లో అన్ని ప్రైవేట్ ఫిజియోథెరపీ కళాశాలలు ఉన్నాయని ఈ సంవత్సరం కొత్తగా ప్రభుత్వ వైద్య కళాశాలలో ఫిజియోథెరపీ కోర్సులను కూడా ప్రారంభించబోతున్నామని వైస్ ఛాన్సర్ తెలిపారు. విద్యార్థుల పరిశోధనలకు లక్షల నిధులను విద్యార్థులకు ప్రోత్సాహంగా ఇస్తున్నామని తెలిపారు. వైద్య వృత్తిలో ఎన్ని లక్షలు సంపాదించామన్నది ముఖ్యం కాదని, ఎన్ని లక్షల మంది హృదయాలలో చిరుస్తాయిగా నిలిచిపోయామన్నది ముఖ్యమని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ఉత్తీర్ణులైన విద్యార్థులకు డిగ్రీ సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. అలాగే బి.పి.టి లో యూనివర్సిటీ లో ప్రథమ స్థానం సంపాదించిన కస్తూరి ఫిజియోథెరపీ కళాశాల విద్యార్థిని వరలక్ష్మిని వారి తల్లిదండ్రులను ప్రత్యేకంగా ప్రశంస




పత్రం మెడల్స్ తో అభినందించారు. చదువుల్లో గోల్డ్ మెడల్ సంపాదించిన విద్యార్థులను, ఎన్ఎస్ఎస్ పరి నిర్వహించిన ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను, అనేక పోటీలలో గెలుపొందిన విద్యార్థులను ప్రశంస పత్రం మెడల్స్ తో వైస్ ఛాన్సర్ సత్కరించారు. విద్యార్థులు తమ వృత్తిలో నైతిక విలువలు, అంకితభావంతో సేవలు అందించాలని, తల్లిదండ్రులను గురువులను ఎల్లప్పుడూ గౌరవించాలని సూచించారు.అలాగే నిరంతర విద్య, పరిశోధనలపై దృష్టి పెట్టాలని అన్నారు. వైద్య విద్యార్థులు పట్టా అందుకోవడంతో వారి తల్లిదండ్రులు ఆనందంతో మురిసిపోయారు. ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు నిర్వహించిన స్వాగత మరియు వీడ్కోలు పరేడ్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కుమారి బద్వేటి నాగ సాయి హిమజ, ఆదిరెడ్డి హస్విత మహాలక్ష్మి ప్రదర్శించిన అర్ధనారీశ్వర నృత్యం ఆహుతలను అలరించింది. తర్వాత ఫిజియోథెరపీ కళాశాల విద్యార్థిని విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు హెూరెత్తించాయి.

ఈ కార్యక్రమంలో అనంతపురం సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ బెనెడిక్ట, న్యూరో సర్జరీ ప్రధాన విభాగాధిపతి డా.భాస్కర్ , కస్తూరి ఫిజియోథెరఫీ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రహ్లాద, సెక్రటరీ డా. సుదర్శన్, కరస్పాండెంట్ చంద్రశేఖర్, మెడికల్ కళాశాల అధ్యాపకులు డాక్టర్ చైతన్య, డాక్టర్ ఆదిరెడ్డి పరదేశి నాయుడు, విఠల్ శెట్టి, కస్తూరి కళాశాల అధ్యాపకులు, శ్రీ శ్రీనివాస నర్సింగ్ కళాశాల అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.

## నర్సరీలతో రైతులకు జరుగుచున్న మోసం

**నారు తీసుకొన్న రైతులకు బిల్లు ఇవ్వని నర్సరీలు**

**లైసెన్సులు లేక నడుపుతున్న నర్సరీలు**

**శెట్టూరు, మేజర్ న్యూస్ :** శెట్టూరు మండలంలో నర్సరీలు లైసెన్సులు లేక రైతులకు బిల్లులు ఇవ్వక మోసం చేస్తున్న నర్సరీ నిర్వహకులు ఇలా చేయకూడదని అడిగితే మా దగ్గర ఏవిలేవు మీరు ఏమైనా చేసుకోండి, ఎక్కడ ఎవరికి లైసెన్సులు లేవు మేము ఇంతే అన్న రీతిలో సమాధానం చెబుతున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి. శెట్టూరు మండలంలో దాదాపు 20 నర్సరీలు దాకా లైసెన్సులు లేక నడుపుతున్న వాళ్ళు మాట్లాడే తేరు మాత్రం మేము ఇంతే, మీరు ఎవరికైన చెప్పుకోండి, ఎక్కడ లైసెన్సులు లేవు అని నిర్మొహమాటంగా చెబుతున్నారు. రైతులు మాత్రం నర్సరీ నిర్వహకులు ఎంత రేట్ చెప్పినా వాటిని బిల్లు లేకుండా తీసుకుపోతున్నారు. రైతులకు నేను నష్ట పోయిన పరవాలేదు. ఇతరులు నష్ట పోకూడదని తీసుకొనిపోచున్నారు. రైతుకు అసలు నిజం తెలియడం లేదు. బిల్లు తీసుకోకుంటే నిర్వాహకులకు మంచిది అన్న విషయం గుర్తించలేకున్నారు. అసలు విషయం ఏమంటే రైతులు చాలామంది నారు తీసుకునిపోతారు. నిర్వహకులు బిల్లు ఇవ్వరు, ఇవ్వకుంటే రైతు నారు పుట్టకు పోయిన, ఎక్కువరోజులు నిలబడక పోయిన, పంట దిగుబడి రాక రైతులు నష్ట పోతూ ఉంటారు. కానీ రైతులు నర్సారీ నిర్వాహకుల దగ్గర బిల్లు తీసుకొని వచ్చి ఉండరు. కావున రైతుకు ఏ ఆధారం ఉండదు. ఎవరిని అడగాలో తెలియదు. అలా నారు తీసుకుపోయే రైతులు ఎంతో మంది నష్ట పోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. నర్సరీలు యాజమాన్యం ఇలా బిల్లులు ఇవ్వక రైతును నట్టేట ముంచుతున్నారు. రైతులుకు ఆధారాలు లేక ఎవ్వరిని అడగాలో తెలియక నర్సరీలు యాజమాన్యంతో మోసపోతున్నారు. మండలంలో 100మంది రైతులు నారు



తీసుకుపోతే వీళ్లలో 10మంది రైతులకు మాత్రమే పంట చేతికి అడపదడప వస్తుంది. మిగిలినవారికి రాదు. కానీ నర్సరీలకూ మాత్రం డబ్బు ముడుతుంది. ఏకరాకు 15వేలు ఆవసరమన్న 30 పైసలతో వేసుకున్న 100 మంది రైతులు నారు తీసుకుపోయే 4లక్షల50వేలు నర్సరీ నిర్వహకులు కట్టి నారు తీసుకు వస్తారు. కానీ 90మంది రైతులు నష్ట పోతున్న ఎవరిని అడగాలో తెలియక రైతు నష్టపోతూ ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఐన నిర్వహకులు వీటికి సంబధిత అధికారులు మాత్రం చేతులు దులుపుకొంటూ, రైతులపై నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తున్నారు. రైతులు నష్ట పోతున్నారని అధికారులను అడిగితే మా దగ్గరకు ఏ రైతు రాలేదు అంటూ రైతులకే వదిలేస్తున్నారు. ఇప్పటికైన రైతులు స్పందించి బిల్లు తప్పని సరిగా తీసుకోవాలని తెలిసిన రైతులు నష్ట పోయిన రైతులను హెచ్చరించారు. ఇప్పటికైన అధికారులు స్పందిస్తూ నిర్వాహకుల పట్ల తగు చర్యలను తీసుకొని రైతుల ఆత్మహత్యల నుండి కాపాడిన వారు అవుతారని నష్ట పోయిన రైతులు వేడుకుంటున్నారు. నర్సరీలపై హార్టికల్చర్ ఆఫీసర్ గౌసియాను వివరణ కోరగా మండలాల పరిధిలోని రైతుల నుంచి ఎటువంటి ఫిర్యాదులు అందిన నర్సరీ నిర్వాహకులు రిజిస్టర్ మెయింటెన్ చేయాలని బిల్ బుక్ ఉండాలని రైతులకు తప్పనిసరిగా రసీదులు ఇవ్వాలని రైతులకు నాణ్యమైన పైరును అందించాలని అన్నారు. రైతుల నుంచి ఎటువంటి కంప్లైంట్ అయినా తమ దృష్టికి వచ్చినచో ఆ నర్సరీ నిర్వాహకులపై పై స్థాయి అధికారుల దృష్టికి తీసుకువెళ్లి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు.

## నేటి నుంచి నర్సాపూర్ వరకు వందే భారత్ ఎక్స్ ప్రెస్ పొడిగింపు..

**గుంతకల్లు రైల్వే, మేజర్ న్యూస్:** చెన్నైసెంట్రల్–విజయవాడ–చెన్నైసెంట్రల్ మధ్య తిరిగుతున్న వందే భారత్ ఎక్స్ ప్రెస్ రైలు సర్వీసులను నేటి నుంచి నర్సాపూర్ వరకు పొడిగించినట్లు రైల్వేవర్గాలు తెలిపాయి. రాష్ట్రంలోని నర్సాపూర్ నుంచి చెన్నైసెంట్రల్ వెళ్ళే నంబర్ 20678 వందేభారత్ ఎక్స్ ప్రెస్ ఈనెల 15 సోమవారం నుంచి మంగళవారాల్లో మినహా మిగిలిన రోజుల్లో మధ్యాహ్నం 02:50 గంటలకు నర్సాపూర్ నుంచి బయలుదేరి, భీమవరం టౌన్ 03:19/20, గుడివాడ సాయంత్రం 04:04/05, విజయవాడ 04:50/55, తెనాలి 5:19/20, ఒంగోలు 06:29/30, నెల్లూరు 07:39/40, రేణిగుంట 09:50/55, చెన్నై సెంట్రల్ కు రాత్రి 11:45 గంటలకు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో చెన్నై సెంట్రల్ నుంచి నర్సాపూర్ వెళ్ళే నంబర్ 20677 వందేభారత్ ఎక్స్ ప్రెస్ ఈనెల 17 నుంచి మంగళవారాల్లో మినహా మిగిలిన రోజుల్లో తెల్లవారుజామున 05:30 గంటలకు చెన్నై సెంట్రల్ నుంచి బయలుదేరి, రేణిగుంట ఉదయం 07:05/10, నెల్లూరు 08:39/40, ఒంగోలు 10:09/10, తెనాలి 11:21/22, విజయవాడ 11:45/50, గుడివాడ 12:28/30, భీమవరం టౌన్ 01:15/17, నర్సాపూర్కు మధ్యాహ్నం 02:10 గంటలకు చేరుకుంటుంది.

## గుమ్మగట్టలో ఘనంగా ఆంజనేయ స్వామి రథోత్సవం



**గుమ్మగట్ట ,మేజర్ న్యూస్:** గుమ్మగట్ట మండల కేంద్రంలో కార్తీక మాసం పురస్కరించుకొని ఏటా నిర్వహించే ఆంజనేయ స్వామి రథోత్సవ వేడుకలకు గ్రామ నాయకులు, గ్రామస్థుల . అనంతరం గ్రామస్థులతో కలసి ఆంజనేయ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు..రథోత్సవం వరకు మేళతాళలతో గజమాలను తీసుకెల్లి అక్కడ ఏర్పాటు చేసిన హెూమ గుండం వద్ద పూజలు చేసి పూలహారాన్ని రథానికి అలంకరించి భక్తులతో కలసి పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల కన్వీనర్ గిరి మల్లప్ప, స్థానిక సర్పంచ్ కే కే విజయలక్ష్మి, గ్రామ పెద్దలు డీలర్ చనమల్లప్ప, ప్రతాప్ రుద్రముని, సి మల్లి, తిప్పే స్వామి, రాఘవేంద్ర, ఎల్లప్ప,సిద్ధలింగప్ప, వన్నప్ప, జుమంన్ చిత్రశేఖర, కింజేడప్ప, చంద్రన్న, శివ ,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ బాధ్యతల స్వీకరణ

**అనంతపురం, మేజర్ న్యూస్, డిసెంబర్ 14:** నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరిటెండెంట్ గా డాక్టర్ మల్లీశ్వరి ఆదివారం ఉదయం బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమెకు పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు. నంద్యాల నుంచి బదిలీపై ఆమె అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ గా బాధ్యతలు స్వీకరించారు.



### " విద్యుత్ ఆదాలో గుంతకల్లు రైల్వే డివిజన్ కు రాష్ట్రపతి అవార్డు..'

▸▸ మొదటి పేజీ తరువాయి

కేంద్రప్రభుత్వం ఏటా ఇచ్చే ఈప్రతిష్టాత్మక విద్యుత్, ఇంధన పరిరక్షణ అవార్డులను గుంతకల్లు రైల్వే డివిజన్ వరుసగా రెండుసార్లు దక్కించుకోవడం విశేషం.

## ఎల్ ఎం ఆర్ సూపర్ మస్కా..


▸▸ మొదటి పేజీ తరువాయి

**అనంతపురం కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** అనంతపురం బెంగళూరు రహదారి ఆర్ టి టి కార్యాలయం వద్ద 42వ సచివాలయం పరిధిలో ఎల్ఎంఆర్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వారు యదేచ్ఛగా బహుళ అంతస్తుల భవనాన్ని నిర్మిస్తున్నారు. నగరంలో చిన్న చిన్న గృహాలు నిర్మించుకోవాలంటేనే అనుమతులు లేకపోతే కూల్చివేసే టౌన్ ప్లానింగ్ అధికారులు ఎలాంటి అనుమతులు లేకుండా సెల్లార్ తో సహా ఆరు అంతస్తులకు పైగా భవనాన్ని నిర్మిస్తూ.. త్వరలోనే గ్రాండ్ ఓపెనింగ్ అని ఫ్లెక్సీలు వేసినా.. నగరపాలక సంస్థ అధికారులలో చలనం లేకుండా ఉంది. 42వ సచివాలయ సిబ్బంది మాత్రం లేదనకుండా టెక్నికల్ గా తప్పించుకునేందుకు ఒక నోటీసు ఇచ్చి చేతులు దులుపుకున్నారు. ఆ తర్వాత చర్యలకు ఉపక్రమించాల్సిన టౌన్ ప్లానింగ్ అధికారులు చేష్టలుడికి చూస్తుండి పోయారు. సెల్లార్ కు అనుమతి ఇవ్వాల్సి వస్తే లక్షలాది రూపాయలు చలానా చెల్లించాల్సి వస్తుంది. అన్ని లక్షలు ఎందుకు అనుకున్నారో ఏమో కానీ.. స్థానిక సచివాలయ సిబ్బందిని, నగరపాలక సంస్థ టౌన్ ప్లానింగ్ అధికారులను మేనేజ్ చేసేసినట్టు ఉన్నారు. అందుకే త్వరలో గ్రాండ్ ఓపెనింగ్ అని ఫ్లెక్సీ వేసుకున్నప్పటికీ.. ఇంతవరకు ఆ భవన నిర్మాణ యాజమాన్యంపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. ఎల్ ఎం ఆర్ సూపర్ మస్కా కొడుతూ.. నగర పాలక సంస్థ ఖజానాకు భారీగానే గండి కొట్టింది. మరి ఇప్పటికైనా కమిషనర్ స్పందించి, కఠిన చర్యలు తీసుకుంటారా..?

# రయ్....రయ్..బస్టాండ్ కు వెళ్లొద్దు

▸▸ మొదటి పేజీ తరువాయి

మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించిన తర్వాత బస్సు డ్రైవర్లు కండక్టర్లలో ప్రధానంగా అయ్యర్ బస్సుల డ్రైవర్లు నిర్దేశించిన ప్రాంతాలలో బస్సును ఆపకుండా ప్రయాణికులను తిడుతూ నిర్లక్ష్యపు సమాధానాలతో వ్యవహరిస్తున్నారన్న విమర్శలు సర్వత్ర వినిపిస్తున్నాయి. మరికొందరైతే నిర్దేశించిన సమయంలో వెళితే ప్రయాణికులు ఎక్కువగా ఉంటారని ఒకేసారి మూడు లేదా నాలుగు బస్సులు తిప్పుతూ మిగిలిన సమయాల్లో ప్రయాణికులకు బస్సులు లేక వారిలో ఆగ్రహావేశాలు తెప్పిస్తున్నారు. ఏది ఏమైనా కొందరు డ్రైవర్లు, కండక్టర్లు జీతాలు తీసుకోకుండా ఉచిత సేవ చేస్తున్నట్లు వ్యవహరించడం పలువురిలో ఆందోళనకు గురిచేస్తోంది.



### రాత్రి 7 గంటలు దాటిందంటే....

పుట్టపర్తి డిపోకు చెందిన బస్సులు మాత్రమే పుట్టపర్తి నుంచి అనంతపురం వరకు ధర్మవరం మీదుగా వెళుతుంటాయి. ఈ పుట్టపర్తి బస్సులు ధర్మవరం నుంచి అరగంటకు ఒక బస్సు ఉందంటూ తాటి కాయంత అక్షరాలతో బోర్డులు ఏర్పాటు చేశారు. అయితే మహిళలకు ఉచిత బస్సు ప్రభుత్వం ఏర్పాటు చేసిన తర్వాత ఆ బోర్డుల స్వరూపమే మారిపోతోంది. ఎప్పుడు బస్సులు వస్తాయో వచ్చిన బస్టాండ్ లోకి వస్తాయో రావో అన్న అనువాదాలు ప్రతి ప్రయాణీకునికి ఏర్పడే పరిస్తితి ఏర్పడుతోంది. ప్రధానంగా అద్దె బస్సులు పరిస్థితి మరింత ఇబ్బందికరంగా మారుతున్నాయి. ప్రయాణికలను ఎక్కించుకుంటే డీజల్ ఎక్కువ అవుతుందని ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. అద్దె బస్సుకు ప్రయాణీకులు ఎక్కువగా ఉన్నారన్న సాకుతో ధర్మవరం బస్టాండ్లోకి రావడమే అరుదుగా జరుగుతోంది. రాత్రి 7 గంటలు దాటితే ధర్మవరం బస్టాండ్ బయటే ప్రయాణీకులను దించేసి నేరుగా అనంతపూర్ వెళు న్నాయి. బస్టాండులో ఎదురు చూసే ప్రయాణీకులు మాత్రమే గంటల తరబడి ఎదురుచూసి బస్ లేక ఆర్టీసీ కి శాపనార్థాలు పెడుతూ వెనుతిరిగి పోయే పరిస్థితి ఏర్పడుతోంది.

### గణేష్ సర్కిల్ లో ఆపకుండా....

పుట్టపర్తి లోని గణేష్ సర్కిల్ అత్యంత ముఖ్యమైనది. సర్కిల్ సమీపంలో జనాభా ఎక్కువగా ఉండడమే కాకుండా ప్రభుత్వ కార్యాలయాలు భారీగా ఉన్నాయి. బస్టాండ్ నుంచి కదిలిన ఆర్టీసీ బస్సులు ప్రధానంగా పుట్టపర్తి అనంతపురం వైపు వెళ్లే బస్సులు గణేష్ సర్కిల్ ఆపకుండా డ్రైవర్ కండక్టర్లు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. పుట్టపర్తి బస్టాండ్ విడిస్తే అత్యంత ప్రాముఖ్యమైన సెంటర్ గణేష్ సర్కిల్ ఆ సర్కిల్ లోకి రాగానే వేడుకల ఇంకా బస్సులు వస్తున్నాయి... చెప్పుకుంటూ వెళ్తున్నారు. గంటల తరబడి చూసిన వెనకాల బస్సులు రావడం లేదు. వారు ప్రయాణికులను ఎక్కించుకోవడానికి ఇష్టం లేక ప్రయానీకులకు తీవ్ర ఇక్కట్లు గురి చేస్తున్నారు. గణేష్ సర్కిల్లో బస్సులు ఆపే విధంగా ఉన్నతాధికారులు చొరవ చూపాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

### కావాలనే ఒకేసారి 3 నుంచి 4బస్సులు బయలుదేరేలా కుయుక్తులు.....

పుట్టపర్తి బస్టాండు నుంచి అంతపురం వెళ్లే బస్సులు సాధారణంగా అరగంటకు ఒకటి బయలుదేరాలి. వీటి ద్వారా ప్రయాణికులకు అనుగుణంగా ఉంటుంది. ఒక బస్సు పొరపాటున మిస్సయినా అరగంటలో మరో బస్సు ఉంటుందన్న నమ్మకం ప్రయాణికుల్లో ఉంటుంది. అయితే అద్దె బస్సుల యాజమాన్యం ప్రయాణికుల సంగతి మాకేంటనీ అనుకున్నారో... ఏమో... తమ స్వార్థం కోసం కుట్రలు కుతంత్రాలకు తెర లేపారు. అరగంటకు ఒకసారి బయలుదేరితే ప్రయాణీకులు ఎక్కువగా ఉండి డీజిల్ ఆదా చేసుకోలేకపోతున్నాం అన్న దుర్బుద్ధితో ప్రయాణికులతో చెలగాటపడుతున్నారు. ఒకేసారి మూడు లేదా నాలుగు బస్సులు బయలుదేరాలా పక్కా ప్లాన్ తో వెళుతుండడం వల్ల ప్రయాణికుల సంఖ్య భారీగా తగ్గే అవకాశం ఉంటుంది. అద్దె బస్సుల స్వార్థం అలా ఉంటే ఆ బస్సులన్ని ఒకసారి వెళ్లిన తర్వాత మిగిలిన ప్రయాణికులు తిరిగి బస్సు కోసం ఒకటి కాదు రెండు కాదు నాలుగు ఐదు గంటలు ఎదురుచూడాల్సిన పరిస్థితి ఆయా బస్టాండులో ఏర్పడుతోంది.

### అద్దె చాలకపోతే ప్రభుత్వంతో పోరాడాలి కానీ... ప్రయానీకులను ఇబ్బంది పెట్టడమా?....

ఆర్టీసీకి అద్దె బస్సులు ఏర్పాటు చేసిన యాజమాన్యం ప్రభుత్వమిచ్చే అద్దె గిట్టుబాటు లేకపోతే ప్రభుత్వ దృష్టి కి తీసుకెళ్లి పరిష్కరించుకోవాలే గాని ప్రయాణికులతో చలగాటమేమిటంటే పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మరికొందరైతే అద్దె బస్సులు వదులు కుంటే ప్రభుత్వం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తారు. మీరు సేవలందించక.... మీరు ఉన్నారని ప్రభుత్వం ఆర్టీసీ ప్రయాణీకులను పట్టించు కోకపోవడంతో మేమెలా గమ్యస్థానాలకు చేరాలి అంటూ ప్రశ్నిస్తున్నారు.

### అద్దె బస్సుల యాజమాన్యంతో ఉన్నతాధికారులు కుమ్మక్కు?....

అద్దె బస్సుల యాజమాన్యంతో ఉన్నతాధికారులు కుమ్మక్కయ్యారన్న విమర్శలు సర్వత్ర వినిపిస్తున్నాయి. కళ్ళముందే నిబంధనలకు విరుద్ధంగా అద్దె బస్సుల డ్రైవర్లు వ్యవహరిస్తున్న అటు కండక్టర్లు గాని ఇటు అధికారులు ఉన్నతాధికారులు సైతం పట్టించుకోకపోవడం చూస్తుంటే పలు అనుమానాలకు దారితీస్తోంది. ఇప్పటికే ఆర్టీసీ అధికారులకు అనేక ఫిర్యాదులు వెళ్లిన పట్టించుకోకపోవడం విచారకరం. అద్దె బస్సుల డ్రైవర్లు ఇలాగే దురుసుగా వ్యవహరిస్తూ ప్రయాణికులకు ఇబ్బంది కలిగిస్తే తిరగబడే పరిస్థితి కూడా లేకపోలేదు అన్న ఆగ్రహ వేషాలు పలువురు నుంచి వ్యక్తం అవుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు క్షేత్రస్థాయిలో ఏమి జరుగుతోందో తెలుసుకొని చర్యలు తీసుకోకపోతే భారీ మూల్యం చెల్లించుకోక తప్పదు అన్న విమర్శలు జిల్లా వ్యాప్తంగా వినిపిస్తోంది.

# ఉచితాలతో... రైతన్నతల రాత మారుతుందా..!

▸▸ మొదటి పేజీ తరువాయి

### ప్రభుత్వ వైద్యం వద్దు..... ప్రైవేటు వైద్యమే ముద్దు...

దేశంలోనే మొత్తం విద్యాలయాల్లో 32 శాతం కొత్త వైద్యశాలల్లో 40 ప్రైవేట్ రంగంలోనే ఉన్నాయి. నగర ప్రాంతాల్లోనే రోగులు 60 శాతం ప్రైవేటు వైద్యశాలకి వెళ్తున్నారు. 70 శాతం విద్యార్థులు ప్రైవేట్ విద్యాసంస్థల్లోనే చదువుతున్నారు. ముఖ్యంగా బడి అయినా దవాఖానా అయిన ప్రభుత్వనిర్వహణలో ఉంటే తగిన ప్రమాణాలు ఉండవన్న భావన ప్రజల్లో బలంగా నాటుకుంది. వాస్తవ పరిస్థితులు కూడా అదేవిధంగా ఉన్నాయి. అందుకే ప్రజలు ప్రైవేట్ రంగ సంస్థలను ఎంపిక చేసుకుంటునాయి. ఓటు వేసి సేద్యం చేస్తున్న రైతులు గెలిపించుకున్న ప్రభుత్వాలు ప్రజలకు విద్య వైద్యాల పరంగా ఉన్న ప్రమాణాలతో కూడిన సేవలు అందించలేకపోతున్నాయి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 70 సంవత్సరాలు నుండి ఎన్నో గృహనిర్మాణాలపథకాలు అమలు చేస్తున్న ఇంకా కోట్లాదిమంది పేదలకు సొంత ఇంటి కల నెరవేరలేదు. ప్రజలు ప్రభుత్వాలు కట్టి పన్నులు మాత్రము ప్రతి ఏటా పెరిగిపోతున్నాయి. కానీ రాష్ట్ర ప్రజలకు అందే సేవలు అరకురవగానే అందుతున్నాయి. ఇటీవల వస్తున్న పన్నులన్నీ పేరు గొప్ప పథకాలకి సరిపోతుంది.రాజకీయ పార్టీల అధికా రంలోకి రావడానికి ఆ తర్వాత దాన్ని పటిష్టం చేసుకోవడానికి ఇలాంటి పథకాలను ఆసరాగా చేసుకుంటున్నాయి. వాస్తవానికి ప్రజలు ఇచ్చిన అధికారంతో గద్దెనెక్కిన ప్రభుత్వాలు అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళు గా పనిచేయాలి. విద్యా వైద్యం,తాగునీరు, విద్యుత్, రహదారులు వంటి మౌలిక వసతులు ప్రజలకు కల్పించాలి. దేశానికి ఆయువు పట్టులాంటి రైతాంగానికి రైతురుణమాఫీ, పెట్టుబడి సహాయం పేరట దండిగా ఖర్చు చేస్తున్నామని ప్రభుత్వాలు చెప్తున్నా కర్షకులకు పరిస్థితి నానాటికి దిగజారుతుంది. దీంతో రైతు ఆత్మహత్యలు పెరుగుతు న్నాయి. వలసలు ఆగటం లేదు, కౌలు రైతు పరిస్థితి మరింత దయానంగా మారింది ప్రభుత్వాలు పేరు గొప్ప పథకాల వల్ల పేదల జీవితాలు బాగుపడటం లేదు నానాటికి పెరుగుతున్న నిత్యవసర ధరలు పేదల నడ్డి విరుస్తున్నాయి. పథకం డబ్బు చేతికి అందిన రోజు లాటరీ మాదిరిగా వారికి క్షణికానందం కలిగిస్తుంది ప్రస్తుత ఖర్చుల దాటికి అందిన వెంటనే ఖర్చుయిపోతుంది.ఆ తర్వాత సామాన్యు డి నిత్యజీవితం నరకప్రాయం గానే అగోరిస్తుంది. బతుకులు గుంతల రహదారిపై రోజు వారీగా తిరిగి కూరగాయలు పండ్లు పూలు అమ్ముకునేవారు తమకు ప్రభుత్వ పథకాల ద్వారా డబ్బులు ఇవ్వడం కన్నా రోడ్లు బాగు చేస్తే తమ వ్యాపారాలు సాఫీగా సాగుతాయి అని వివేకవంతమైన ఆలోచన వ్యాపారులో ఉంది. ప్రభుత్వాలు పేరు గొప్ప పథకాలతో ప్రజలను నడ్డివిరుస్తున్నాయి. ఇలాంటి పథకాలు ప్రజలకు దీర్ఘకాలిక ప్రయోజనం కలిగించమని ఆర్థికవేత్తలు మొత్తుకుంటూనే ఉన్నా పాలకులు మాత్రం చెవికి ఎక్కట్లేదు. రైతన్నలకు విత్తనాలు, ఎరువులు వ్యవసాయ పరికరాలు రాయితీపై ఇస్తే ప్రయోజనం, దీర్ఘకాలకంగా ఉంటుంది. ఈ రూపంలో ప్రభుత్వాలు పెట్టే పెట్టుబడి దాయకంగా నిలుస్తుంది. రైతు పండించిన పంటకు కనీసం గిట్టుబాటు ధర కల్పించడంలో కాగితాలకే పరిమితం అవుతున్న వ్యవస్థను మనమే ఏరి కోరి తెచ్చుకుంటున్నాం. మన రైతుల పరిస్థితి సినిమాలలో డైలాగులకు మాత్రమే పనికొస్తుంది.... కాని రైతుకు గిట్టుబాటు ధర కల్పిస్తే నిజమైన గాంభీర్యాన్ని అందించినంత.... దేశానికి రైతు వెన్నెముక అన్నది నిజంగానే పాలకులు మర్చిపోతున్నారు.



### గిట్టుబాటు ధర లేక అప్పుల పాలు

రైతు పండించిన పంటకు దిగుబడి బాగా వచ్చినప్పటకి సరైన గిట్టుబాటు ధర లేక రైతు అప్పుల పాలవుతున్నాడు. ఆ అప్పులు తీర్చలేము అనే బెంగతో రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. పాలకుల నిర్లక్ష్య లోపమే ఎందుకు కారణంగా ఆ రైతులు చెప్పుకుంటున్నారు.

**అసలైన అభివృద్ధికి అర్థం తెలియని ప్రభుత్వాలను ఎన్నుకోకూడదని ఆర్థిక నిపుణులు విశ్లేషిస్తారు. అయితే ఎన్నికలలో తమ తీర్పు వికటించినప్పుడు దాన్ని సరి చేసుకోగలిగే విజ్ఞత ప్రజలకు ఉంది. తమ సంక్షేమం గురించి పట్టించుకునే దీర్ఘకాలిక ప్రయోజనాలు మౌలిక పడుపాయాలు కల్పనకు బాటలు వేసే ధర్మానికి బాధ్యతాయుత ప్రభుత్వాలను ఎన్నుకోవాలన్న తెలివితేటలు శ్రామిక వర్గం నుంచి శ్రీమంతుల వరకు అందరిలో ఉన్నాయి. అదే వివేకాన్ని ఉపయోగించి తాయిలాలకు లొంగకుండా తన తలరాతలను మార్చగలిగే ప్రభుత్వాన్ని తెచ్చుకునే బాధ్యత అన్ని వర్గాల ప్రజలపై ఉంది.**



### విద్యుత్ ఉద్యోగ కార్మికుల

# సమస్యలు పరిష్కరించాలి..

**సమాన పనికి సమాన వేతనం చెల్లించాలి...**

**విద్యుత్ ఉద్యోగుల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు కృష్ణయ్య డిమాండ్**

**అనంతపురం టౌన్ మేజర్ న్యూస్:** విద్యుత్ శాఖలో ఉద్యోగులు కాంట్రాక్ట్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని విద్యుత్ శాఖ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు ఎస్ కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన విద్యుత్ మైనార్టీ ఉద్యోగుల క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమానికి 327 రాష్ట్ర కన్వీనర్ రాఘవరెడ్డి, జిల్లా అధ్యక్షులు జిటి శ్రీనివాసులతో కలిసి ముఖ్యఅతిథిగా విచ్చేశారు. పవర్ ఆఫీస్ సందర్శించిన సందర్భంగా ఆయన పాత్రికేయులతో మాట్లాడారు. ప్రభుత్వం విద్యుత్ ఉద్యోగ సిబ్బంది కాంట్రాక్ట్ కార్మికుల విషయంలో ఉదారంగా వ్యవహరించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సమాన పనికి సమాన వేతనం విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదన్నారు. మెరుగైన పిఆర్సి ప్రకటించడంతోపాటు పెండింగ్లో ఉన్న రెండు డిఏ లను విడుదల చేయాలన్నారు. రాష్ట్ర కన్వీనర్ రాఘవరెడ్డి మాట్లాడుతూ... రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విద్యుత్ శాఖ ఉద్యోగుల పట్ల చూపిన అభిమానం ఎనలేనిది అన్నారు. విద్యుత్ శాఖ ఉద్యోగుల పనితీరు వేరు వారి వేతనాలు వేరు అని చెప్పడం సంతోషదాయకమన్నారు. పదవి విరమణ పొందిన ఉద్యోగుల పెన్షన్ల విషయంలో కూడా ప్రభుత్వం యాజమాన్యం సానుకూలంగా స్పందించాలని కోరారు. విద్యుత్ శాఖ ఉద్యోగులు సిబ్బంది కాంట్రాక్ట్ కార్మికులు ఐకమత్యంతో భవిష్యత్తులో తమ హక్కుల సాధనకు ఇదే విధంగా కృషి చేయాలని రాఘవరెడ్డి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ముత్తు పరమేష్ పుట్లూరు నాగార్జున బాబా రవీంద్రారెడ్డి జెఏసి నాయకులు పాల్గొన్నారు.

### ఏసుక్రీస్తు విశ్వాసం, ప్రేమ

# సమాజాన్ని నడిపిస్తాయి

**సీఎస్ఐ చర్చి భవనాన్ని ప్రారంభించిన రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్**



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ఏసుక్రీస్తు విశ్వాసం, ప్రేమ మనల్ని, సమాజాన్ని నడిపిస్తాయని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పనులు, శాసనసభ వ్యవహారాల శాఖమంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. ఆదివారం సాయంత్రం పట్టణంలోని సీఎస్ ఐ చర్చి భవన ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్థిక మంత్రి కేశవ్ మాట్లాడుతూ చర్చి భవన ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొనడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఏసుక్రీస్తు విశ్వాసం, ప్రేమ, మనల్ని, సమాజాన్ని నడిపిస్తాయని చెప్పారు. జీసస్ చెప్పిన ప్రేమ సందేశం అందరూ క్రిస్టియన్ మానవాళికి స్ఫూర్తిదాయకమని అన్నారు. క్రీస్తు సందేశం మరింత మెరుగైన సమాజ నిర్మాణానికి ఉపయోగపడుతుందని గుర్తు చేశారు. తనకు మేడలు, భవనాలు, కోట్లు సంపాదించాలన్న ఆశ లేదని, మీ అందరి ప్రేమాభిమానాలు సంపాదిస్తే అది జీవితంలో పెద్ద ఆస్తిగా భావిస్తానన్నారు. ఏ మతమైనా సమాజంలో ఎలా బతకాలనేది చెబుతోందని, పదిమందితో కలిసి ఎలా జీవనాన్ని సాగించాలి అనేది నేర్పుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్రిస్టియన్ ప్రతినిధులు, తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



### ఆసుపత్రిలో

# అలజడి..

**వర్కర్లను అక్రమంగా అరెస్టు చేసిన పోలీసులు**

**ఆసుపత్రి వద్ద ఉద్రిక్తత**



**అనంతపురం, మేజర్ న్యూస్, డిసెంబర్ 14:** నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో శానిటేషన్ వర్కర్ల వ్యవహారం తీవ్ర దుమారం రేపింది. శానిటేషన్ వర్కర్లను ఆదివారం ఉదయం ఏడు గంటల సమయంలో అక్రమంగా అరెస్టు చేసి బుక్కరాయసముద్రం పోలీస్ స్టేషన్ కు తరలించారు. నేను డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ వారు ఆందోళన చేస్తున్న నేపథ్యంలో కార్మికులను భయభ్రాంతులకు గురి చేస్తూ పోలీసులు వారిని అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. దీంతో అనంతపురం నగరంలో ఒక్కసారిగా ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన కాంట్రాక్టర్ కు వత్తాసు పలుకుతూ అధికార యంత్రాంగం చేస్తున్న వ్యవహారం ఒక్కసారిగా బయటపడింది. దీంతో ఈ వ్యవహారంలో సదరు కాంట్రాక్టర్ అందించిన ముడుపుల కారణంగా అతనికి మద్దతుగా పెద్ద ఎత్తున అధికార యంత్రాంగం చొరవ చూపుతున్నారని అనేక ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇందులో భాగంగా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి అడ్మినిస్ట్రేటర్ కూడా వారికి పూర్తి సహాయ సహకారాలను అందిస్తూ వ్యవహరిస్తున్న తీరు సర్వత్ర విమర్శలకు తావిస్తోంది.

**ఆయన ఇంటిలో వర్కర్లు పనిచేయాల..**

ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోనే విధులు నిర్వహించాలని శానిటేషన్ వర్కర్లకు వర్క్ జాబ్ అందించారు. కానీ అధికార దర్పంతో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఉన్న సదరు అడ్మినిస్ట్రేటర్ తన ఇంటిలో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి సంబంధించిన శానిటేషన్ వర్కర్లను పనులకు వాడుకుంటున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. నిబంధనల ప్రకారం వారిని తన ఇంటిలో పని చేసుకునేందుకు అవకాశం లేదు కదా అంటూ పెద్ద ఎత్తున విమర్శలు చేస్తున్నారు. నిబంధనల ప్రకారం కాంట్రాక్టర్ ఎం ఓ యు చూపుతే ఇలాంటి వాటికి ఎం ఓ యు లేదా అంటూ వారు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో దుష్ట పాలనకు చరమగీతం పాడాలని కోరుతున్నారు. వారి ఇళ్లలో పని చేసుకునేందుకు వర్కర్లు అవసరమా అంటూ ప్రశ్నిస్తున్నారు. నిబంధనలు కేవలం వారికి మాత్రమే వర్తించవా అంటూ ప్రశ్నిస్తున్నారు. ఇలాంటి దౌర్భాగ్యమైన అధికారులు ఉండడం వల్ల ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తున్నారంటూ విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

# హాస్టల్ విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం చూపితే కఠిన చర్యలు

**రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి**



**పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్:** సత్యసాయి జిల్లా ఓడీ చెరువు మండల కేంద్రంలో జరిగిన రోడ్డు ప్రమాదంపై గాయపడిన ఇద్దరు ఎస్సీ హాస్టల్ విద్యార్థులకు మెరుగైన వైద్యమందించాలని జిల్లా కలెక్టర్, ఎస్పీకి ఫోన్ లో మంత్రి ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.హాస్టల్లో ఉండాల్సిన విద్యార్థులు రోడ్డుపై ఎందుకు వచ్చారని, ఆమె ప్రశ్నించినట్లు తెలిసింది.ఇందులకు కారకులైన వారిపై చర్యలు తీసుకోవాలని తెలిపారు.సత్యసాయి జిల్లా ఓడీ చెరువు మండల కేంద్రంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఇద్దరు ఎస్సీ హాస్టల్ విద్యార్థులకు మెరుగైన వైద్యమందించాలని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత ఆదేశించారు. జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, ఎస్పీ సతీష్ కుమార్ తో మంత్రి ఫోన్ మాట్లాడుతూ, హాస్టల్ లో ఉండాల్సిన విద్యార్థులు రోడ్డుకు పైగా రావడానికి కారణాలు తెలుసుకుని బాధ్యులపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ మేరకు ఆమె ఒక ప్రకటన ఆదివారం విడుదల చేశారు. శ్రీసత్యసాయి జిల్లా పుట్టపర్తి నియోజ వర్గం ఓడీ చెరువు మండల కేంద్రంలో సాంఘిక సంక్షేమ శాఖ హాస్టల్ లో లక్ష్మీనరసింహ తొమ్మిదో తరగతి, భార్గవ్ ఎనిమిదో తరగతి చదువుతున్నారు. హాస్టల్ సమీపంలోని బైపాస్ రోడ్డులో ఉన్న అయ్యప్ప స్వాములు ఏర్పాటు చేసుకున్న మండపానికి ప్రసాదం కోసం వంట పాత్రలతో వెళ్లారు. అదే సమయంలో ఎదురుగా వస్తున్న కారు ఇద్దరు విద్యార్థులను బలంగా ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో లక్ష్మీ నరసింహా తలకు బలమైన గాయం కావడంతో అనంతపురం జిల్లా ఆసుపత్రికి తరలించారు. మరో విద్యార్థి భార్గవ్ ను కదిరి ప్రభుత్వాసుపత్రిలో చికిత్స అందజేస్తున్నారు. ప్రమాద ఘటనపై జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, ఎస్పీ సతీష్ కుమార్ తో ఫోన్ లో మాట్లాడి, విద్యార్థులకు మెరుగైన వైద్యమందించాలన్నారు. వంట పాత్రలిచ్చి ప్రసాదం ఎవరు తీసుకు రమ్మనారో తెలుసుకుని బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. హాస్టల్ లో ఉండాల్సిన విద్యార్థులు రోడ్డుపైకి ఎందుకొచ్చారని డీఎస్సీడబ్ల్యూవో రెడ్డి బాలాజీని మంత్రి ఫోన్ లో ప్రశ్నించారు. తక్షణమే గాయపడిన విద్యార్థుల తల్లిదండ్రులకు సమాచారమందించాలని, ప్రమాదానికి కారణమైన వాహనాన్ని సీజ్ చేసి, డ్రైవర్ కేసు నమోదు చేయాలని ఆదేశించారు. విద్యార్థుల సంక్షేమం పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని, సంబంధిత హాస్టల్ సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి సవిత స్పష్టం చేశారు.

# ఓర్వలేకనే ఎమ్మెల్యే దగ్గుపాటి అసత్య ప్రచారాలు

**15న జరిగే బైక్ ర్యాలీని విజయవంతం చేద్దాం**

**నగర మేయర్ మహమ్మద్ వసీం**



**అనంతపురం, మేజర్ న్యూస్, డిసెంబర్ 14:** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీపీపీ విధానంకు వ్యతిరేకంగా వైసీపీ ఆధ్వర్యంలో చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమం విజయవంతం కావడంతో ఓర్వలేక ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అసత్య ప్రచారాలు చేస్తున్నారని నగర మేయర్ మహమ్మద్ వసీం విమర్శించారు.ఆదివారం ఆయన మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రంలో 17 ప్రభుత్వ మెడికల్ కాలేజీలను నిర్మాణం చేపట్టి పేదలకు వైద్య విద్యను అందించాలన్న లక్ష్యంతో ఏర్పాటు చేశారన్నారు. అన్ని జిల్లాలలో ఒక్కొక్క మెడికల్ కాలేజీ నిర్మించి విద్యార్థులు వైద్య విద్యను చేరువ చేయడంతోపాటు పేదలకు సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందుబాటులో ఉంచాలన్న లక్ష్యంతో ఏర్పాటు చేస్తే కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే మెడికల్ కాలేజీ లను పిపిపి విధానంలోకి తీసుకువచ్చి పేద విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేస్తోందని విమర్శించారు.కూటమి ప్రభుత్వ పీపీపీ విధానాన్ని వ్యతిరేకిస్తు వైసీపీ ఆధ్వర్యంలో నిర్వహించిన కోటి సంతకాల కార్యక్రమంకు ప్రజలు స్వచ్ఛందంగా వచ్చి సంతకాలు చేయడంతోపాటు వైసీపీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి సంతకాలు చేయించడంతో అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి నాయకత్వంలో 84339 మందితో సంతకాల సేకరణ చేపట్టడం జరిగిందన్నారు.అదే విధంగా జిల్లా వ్యాప్తంగా సైతం ప్రజల నుండి అనూహ్య స్పందన లభించిందని పీపీపీ విధానానికి ప్రజా వ్యతిరేకతకు కోటి సంతకాల సేకరణ విజయవంతమే నిదర్శనం అన్నారు. అయితే దీనిని ఓర్వలేక అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కోటి సంతకాలు డ్రామా అని వైసీపీ నేతలే దొంగ సంతకాలు చేశారని మాట్లాడుతూ ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారన్నారు.వైసీపీ ఆధ్వర్యంలో నగరంలోని అనేక కూడళ్లలో శిబిరాలు ఏర్పాటు చేసి సంతకాల సేకరణ చేపడితే ప్రజలు స్వచ్ఛందంగా వచ్చి సంతకాలు చేసిన తీరు అందరూ చూశారన్నారు.ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పదే పదే అన్ని విషయాలలోను అసత్య ప్రచారాలు చేస్తుంటారని ఆయన మాటలను ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు.వైసీపీ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా పార్టీ కార్యాలయం నుండి బుక్కరాయసముద్రం వైఎస్ఆర్ విగ్రహం వరకు నిర్వహించే బైక్ ర్యాలీలో.పార్టీ నాయకులు,కార్యకర్తలతోపాటు అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమం విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# నేరాలకు పాల్పడిన వారిని ఎక్కడున్నా వదిలిపెట్టం..

### శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ.



**పుట్టపర్తి. మేజర్ న్యూస్:** నేరాలకు పాల్పడిన వారిని ఎక్కడ ఉన్న వదిలి పెట్టడం జరగదని శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ పేర్కొన్నారు. ఆదివారం ఎస్పీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కర్ణాటక రాష్ట్రంలోని బాగేపల్లి తాలూకా దేవర వంక గ్రామానికి చెందిన ముత్తప్ప హత్య కేసు కు సంబంధించిన నిందితులను అరెస్టు చూపుతూ వివరాలు వెల్లడించారు. ఆమడగూరు మండల పరిధిలోని ఆకులవారి పల్లి శివారులో కర్ణాటక రాష్ట్రంలోని బాగేపల్లి తాలూకా పరిధిలో కల దేవరవంక గ్రామానికి చెందిన ముత్తప్ప ను సెప్టెంబర్ 4వ తేదీ గుర్తు తెలియని వ్యక్తులు హత్య చేయగా ఈ విషయంపై మృతుడి భార్య ప్రమీల అమడగురు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిందన్నారు. మృతుడు ముత్తప్ప కు కొత్తూరు గ్రామానికి చెందిన సురేష్ కు భూ వివాదాలు ఉండగా, సోమశేఖర అనే వ్యక్తి గతంలో మృతుడు అన్న కూతురుతో అసభ్యంగా ప్రవర్తించాడనే కారణంతో మృతుడు ముతప్ప చెప్పుతో కొట్టించి అవమానపరిచాడన్న కారణంతో పగ పెంచుకుని ఆనంద్ అనే వ్యక్తితో కలిసి పథకం ప్రకారం సెప్టెంబర్ మూడవ తేదీ రాత్రి ఆకుల వారి పల్లి శివారులోని పొలం వద్ద ముత్తప్పను హత్య చేశారని ఎస్పీ తెలిపారు. మృతుడు ముత్తప్పకు ఏవైనా భూ వివాదాలు ఉన్నాయా అనే అనుమానంతో బాగేపల్లి కోర్టు నందు వివరాలు ఆరా తీయగా, కొత్తూరు గ్రామానికి చెందిన సురేష్ కు మృతుడికి భూ వివాదాలు ఉన్నాయన్న విషయం వెల్లడైందన్నారు. భూ వివాదం విషయం నుంచి తీగలాగగా డొంక కదిలిందని, ఈ హత్య కేసులో పాలుపంచుకున్న ముగ్గురిని అరెస్టు చేయడం జరిగిందన్నారు. నేరాలకు పాల్పడిన నిందితులు ఎక్కడ ఉన్న వదలబోమని, వారిని అరెస్టు చేసి న్యాయస్థానంలో హాజరు పరిచి చట్టరీత్యా వారికి శిక్ష పడే విధంగా చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. వ్యవసాయ బోర్ల వద్ద తోపాటు గ్రామాలలో ప్రతి ఒక్కరూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, నేరాలకు పాల్పడే వారిని గుర్తించేందుకు వీలవుతుందన్నారు. ప్రత్యేక పోలీసు బృందాల ద్వారా కర్ణాటక వాసి హత్య కేసు మిస్టరీని ఛేదించామని ఎస్పీ పేర్కొన్నారు.

# గణపతి ఆలయంలో ఆ రాత్రి ఏం జరిగింది?

### కర్ణాటక గుప్తనిధి ముఠాపనేనా?

### సీసీ పుటేజీ లో కనిపించిన కారు ఎవరిది?





**అగళి మేజర్ న్యూస్:** అగళి జడే శంకరేశ్వర స్వామి ఆలయము వద్ద ప్రత్యేకంగా గణపతి ఆలయం ఉన్నది.ఇది దాదాపు 500 సంవత్సరాల క్రితం పాలించిన చాళుక్యల కాలంనాటి విగ్రహం అని పూర్వీకులు చెబుతుండే వారని గ్రామస్తులు తెలిపారు. నాటి నుంచి నేటి వరకు గణనాథునికి నిత్యము పూజలు అందుకునేవాడు.అక్టోబర్ 16వ తేదీ 2025 అర్ధరాత్రి తెల్లవారుజామున ఒకటిన్నర గంటల నుండి మూడు గంటల వ్యవధిలో మసీదు రోడ్డులో తిరగాడిన ఆ కారు ఎవరిది? ఆ కారు ఏ రోడ్డు గుండా వచ్చినది,ఆ కారులో దొంగలు ఎక్కడినుంచి, ఎంతమంది వచ్చారు.ఆరోజు రాత్రి ఏం జరిగింది.ఎలా జరిగింది.అని రెండు నెలలుగా గ్రామస్తులు చర్చించుకుంటున్నారు. గణేశుని రాతి విగ్రహం సుమారు 4 అడుగుల ఎత్తు వరకు ఉండేదని, 400 కేజీల తూకం వరకు ఉండేదని దొంగలు ఇనుప యంగ్లర్ ఛానల్ ఏర్పాటు చేసుకొని వచ్చి దానిపై పరుండబెట్టి లాగుకుంటూ తీసుకెళ్లి ఉండవచ్చునని గ్రామస్తులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఆ పురాతన గణపతి గర్భంలో రత్నాలను దాచి ఉంటారని అనుమానంతోనే దొంగలు ఎత్తుకెళ్లిపోయారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.ముందుగానే గోల్డ్ డిటెక్టర్ మిషన్ తో వచ్చి రాతి గణేష్ ని విగ్రహాన్ని స్కాన్ చేసి అందులో విలువైన రత్నాలు ఉన్నాయని నిర్ధారించుకుని చాలా రోజులుగా స్కెచ్ వేసి ముందస్తు ప్రణాళిక ప్రకారమే దొంగిలించినట్లు తెలుస్తోంది. అయితే అగలి గ్రామంలో ఎక్కడెక్కడ సీసీ కెమెరాలు ఉన్నాయి,ఎక్కడెక్కడ సీసీ కెమెరాలు పనిచేస్తున్నాయని వారికి ముందుగానే పక్కాగా తెలిసి ఉండడంతోనే దొంగలు ధైర్యంగా గ్రామాల్లోకి వచ్చినట్లు తెలుస్తోంది. అంటే స్థానికుల ప్రమేయం లేకుండా ఎట్టి పరిస్థితుల్లో ను గ్రామాల్లోకి వచ్చే సాహసం ఎవరూ చేసి ఉండరనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. గణపతి ఆలయం వద్దకు ఏ రోడ్డు గుండా రావాలి అని స్థానికుల సూచనలతోనే వచ్చి గణేశుని విగ్రహాన్ని చోరీ చేసినట్లు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.ఆరోజు రాత్రి ఆ లొకేషన్ నుంచి ఎంతమంది ఎవరెవరితో ఫోన్ లో మాట్లాడారనే కోణంలో పోలీసులు లోతుగా విచారణ జరిపితే దొంగలను సులభంగా పట్టుకోవచ్చని గ్రామస్తులు అంటున్నారు. ఏది ఏమైనా అగలి మండలంలో సంచలనం రేకెత్తించిన గణేశు ని విగ్రహం దొంగతనం కేసును చేదించే పనిలో పోలీసులు నిమగ్నమయ్యారు.

# రాష్ట్ర వేదికపై మెరిసిన మడకశిర ఆణిముత్యం

### శ్రీమతి ఆంధ్రప్రదేశ్' రన్నరప్‌గా సోను సౌందర్య



**మడకశిర, మేజర్ న్యూస్:** మడకశిర ఖ్యాతిని సోను సౌందర్య రాష్ట్ర స్థాయికి తీసుకెళ్లారు. విజయవాడలో ఆదివారం జరిగిన ప్రతిష్టాత్మక 'శ్రీమతి ఆంధ్రప్రదేశ్ - 2025' పోటీలలో ఆమె 'ఫస్ట్ రన్నరప్'గా నిలిచి మన మడకశిర పట్టణానికి గర్వకారణంగా నిలిచారు. ఇప్పటికే గత అక్టోబర్ నెలలో 'శ్రీమతి విజయవాడ' కిరీటాన్ని దక్కించుకున్న సోను సౌందర్య, ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థాయి పోటీలలోనూ తన సత్తా చాటి, అద్భుతమైన ప్రదర్శనతో అందరినీ ఆకట్టుకున్నారు. కేవలం అందాల పోటీల్లోనే కాకుండా వృత్తిపరంగానూ ఆమె రాణిస్తున్నారు. హిందూపురంలో 'గ్లాం స్టూడియో హౌస్ ఆఫ్ బ్యూటీ' నిర్వహిస్తూ మేకప్ రంగంలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. ఆమె సాధించిన ఈ వరుస విజయాలు ఎంతో మంది గృహిణులకు ఆదర్శంగా నిలుస్తున్నాయి. తమ ప్రాంతానికి ఇంతటి గుర్తింపు తెచ్చినందుకు మడకశిర పట్టణ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా పలు స్వచ్ఛంద సంస్థలు, ప్రజా ప్రతినిధులు ఆమెకు ప్రత్యేక అభినందనలు తెలియజేస్తూ, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు.

## గుత్తి కోటను సందర్శించిన కలెక్టర్



**గుత్తి, మేజర్ న్యూస్ :** పట్టణంలోని చారిత్రాత్మకంగా ప్రసిద్ధిగాంచిన గుత్తి కోటను ఆదివారం జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ సందర్శించారు. పట్టణానికి విచ్చేసిన కలెక్టర్ కు తహశీల్దార్ పుణ్యవతి మునిసిపల్ కమిషనర్ జబ్బర్ మియా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అప్పటి కలెక్టర్ సర్థామస్ మన్రో సమాధిని పరిశీలించారు. గుత్తి కోట సంరక్షణ సమితి అధ్యక్షుడు విజయభాస్కర్ గైడ్ రమేష్ ను గుత్తికొండ చరిత్ర వాటి వివరాలను తెలుసుకున్నారు. అనంతరం 44వ జాతీయ రహదారి. 67వ రహదారి నుంచి గుత్తి కోటకు రోడ్డు మార్గాన్ని పరిశీలించారు. హైదరాబాద్ నుండి బెంగళూరు హంపి తదితర పట్టణాలకు గుత్తి కోటకు ఆనుకొని ఉన్న జాతీయ రహదారుల నుండి నిత్యం వేల సంఖ్యలో వాహనాలు రాకపోకలు జరుగుతుంటాయని విజయభాస్కర్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. గుత్తి కోట అభివృద్ధిలే భాగంగా నిత్యం ప్రయాణించే ప్రయాణికులకు సేద తీర్చుకునే విధంగా ఒక పర్యాటక కేంద్రంగా రోడ్డుకు స్థలాన్ని పరిశీలించారు. అంతేకాకుండా జాతీయ రహదారులకు దగ్గర ఉన్న అనువైన ప్రదేశాలను గుత్తి కోటకు దగ్గర ఉండే రహదారులను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట సర్పంచ్ గురు మస్తాన్, ఈవినింగ్ ఇన్స్పెక్టర్ హనుమాన్, ప్రసాద్, విఆర్ఓ సురేంద్ర, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ర్యాలీని జయప్రదం చేయండి.

### - వైఎస్ఆర్సిపి నియోజకవర్గ సమన్వయకర్త ఈరలక్కప్ప.



**మడకశిర, మేజర్ న్యూస్:** వైయస్సార్సీపి పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, సత్యసాయి జిల్లా అధ్యక్షురాలు శ్రీ చరణ్, హిందూపురం పార్లమెంట్ పరిశీలకులు రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో నేడు జిల్లా కేంద్రం పుట్టపర్తిలో నిర్వహించే భారీ ర్యాలీ కు నియోజకవర్గ వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్దఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలనీ ఈరలక్కప్ప నాయకులకు సూచించారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదికను

### ప్రజలు సద్వినియోగం చేసుకోండి - ఆర్డీవో మహేష్



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదికను రెవెన్యూ డివిజన్ ప్రజలు సద్విని యోగం చేసుకోవాలని ఆర్డీవో మహేష్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సమస్యలు ఈ వేదిక వద్దనే విచారణ చేపట్టిన తర్వాత తెలిపారు. ఇప్ప టికే దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న సమస్యలను కలెక్టర్ ఆదేశాల మేరకు పరిష్కరించడం జరిగిందని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం కొరకు ఈ వేదికలో డివిజన్ వివిధ విభాగాల అధికారులు హాజరవుతారని తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఈ ప్రజా సమస్యల పరిష్కార వేదికను డివిజన్ ప్రజలు తప్పకుండా సద్విని యోగం చేసుకుని తమ సమస్యలను పరిష్కరించుకోవాలి అని తెలిపారు.

# ఎమ్మెల్యే అమిలినేని కృషి ఫలితం

### నేడు మరువ పారుతున్న భైరసముద్రం చెరువు

### ఎమ్మెల్యే చొరవతో భైరసముద్రం చెరువుకు జలకళ



**బ్రహ్మసముద్రం, మేజర్ న్యూస్ :** ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు ప్రత్యేక చొరవతో, సొంత నిధులతో బీటీపీ కుడి కాలువ నుంచి భైరసముద్రం చెరువు వరకు కాలువలోని పూడిక తీసేందుకు భారీ హిటాచి యంత్రాలను తెప్పించి కాలువ పూడిక తీయించి, బీటీపీ కుడి కాలువ ద్వారా నీటిని భైరసముద్రం చెరువుకు వదిలారు. ఆదివారం చెరువు నిండి మరువ పారుతుంది. దీంతో భైరసముద్రం గ్రామంతో పాటు చుట్టు పక్కల గ్రామాల్లో బోరు బావులు రీ ఛార్జ్ అయి పంటలు సాగు చేస్తున్నామని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# 17న కదిరి నియోజకవర్గం టిడిపి విస్తృతస్థాయి సమావేశం

### ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్



**కదిరి, మేజర్ న్యూస్:** ఈనెల17న కదిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ విస్తృతస్థాయి సమావేశం నిర్వహిస్తు న్నట్లు ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ తెలిపారు. ఆదివారం పట్టణంలోని ఎమ్మెల్యే స్వగృహం నందు ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ మాట్లాడుతూ 17 న ఉదయం 10 గంటలకు పీవీఆర్ ఫంక్షన్ హాల్ నందు విస్తృతస్థాయి సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని, నియోజకవర్గంలోని టిడిపి శ్రేణులు తరలివచ్చి విజయవంతం చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. అలాగే ఈనెల 30న ముక్కోటి ఏకాదశి సందర్భంగా కదిరి లక్ష్మీ నరసింహస్వామి ఉత్తర రాజగోపురం కింద భక్తులకు దర్శనం ఇవ్వడం జరుగుతుందని, జిల్లా నలుమూలల నుంచి వచ్చే భక్తులకు ఇలాంటి ఇబ్బందులు లేకుండా పగడ్బందీగా ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు.

## అయ్యప్ప మాలదారులకు భిక్ష ఏర్పాటు



**అమడగూరు, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయం నందు ఆమడగూరుకు చెందిన దొడ్డప్ప కుటుంబ సభ్యులు అయ్యప్ప భక్తులకు భిక్ష ఏర్పాటు చేయడం జరిగింది. మండల వ్యాప్తంగా అయ్యప్ప మాలలు ధరించిన భక్తులకు పాలు, పండ్లు, తీర్థప్ర సాదాలు అందజేశారు. దొడ్డప్ప మాట్లాడుతూ గత 23 సంవత్స రం నుండి ప్రతి ఏటా శ్రీ అయ్య ప్ప స్వామి మాల ధరించి, శబరిమలకు వెళ్లి స్వామివారిని దర్శించుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్య క్రమంలో గురుస్వామి రవి, గణేష్, గనేంద్ర, రమేష్, నవీన్, మూర్తి మారుతి, శంకర, వెంకటేష్, శివన్న, ఈశ్వరప్ప, తిరుపతయ్య, శేఖర, జయ చంద్ర, ఆంజనేయులు, చంద్ర, నరేష్, అయ్యప్పస్వామి మాలదారులు పాల్గొన్నారు.

# తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు..

### సింగిల్ విండో అధ్యక్షులు ముత్యాలన్న



రామగిరి మేజర్ న్యూస్: కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ప్రజలకు చేరువుగా ఉంటూ అభివృద్ధి పథంలో దూసుకెళ్తోంది అని రామగిరి మండలం సింగిల్ విండో అధ్యక్షులు బిల్లే ముత్యాలన్న పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని ఎంసీ పల్లి పంచాయతీ గరి మేకల పల్లి గ్రామంలో రక్షిత మంచినీటి పైపులైన్లు నాలుగు చోట్ల పగిలిపోయి నీరు వృథాగా పోతోంది. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఎల్ నారాయణ చౌదరి ఆదేశాలతో ఆదివారం పైప్ లైన్లకు మరమ్మత్తులు చేయించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పి.సత్యనారాయణ, డీలర్ కే ఆదిశేషులు, మంగాపురం కంసాలి నాగేష్ ,ఎరుకల రామాంజనేయులు తదితర నాయకులు పాల్గొన్నారు.

# వైయస్సార్సీపీ ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా వై. అశ్వర్థ నాయుడు ఎంపిక

### హర్షం వ్యక్తం చేసిన వైఎస్ఆర్సిపి నాయకులు

నల్లమాడ, మేజర్ న్యూస్ : పుట్టపర్తి నియోజక వర్గంలోని వైఎస్ ఆర్సిపి పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేసిన నాయకులను గుర్తించిన పార్టీ కార్య కర్తలకు సముచిత స్థానం కల్పించడం జరిగిందని అందులో భాగంగానే దొన్నికోట గ్రామానికి చెందిన వైయస్ఆర్సిపి నాయ కుడు ఎనుముల అశ్వర్థ నాయుడు, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా ఎంపిక చేయడం పట్ల గ్రామం మండలానికి చెందిన పలువురు నాయ కులు హర్షం వ్యక్తం చేశారు. దీంతో పార్టీ ఆవిర్భావం నుంచి ఎంతో కష్టపడి పని చేయడంతో పుట్టపర్తి నియోజకవర్గం సమ న్వయకర్త నాయకులు గుర్తించి ఎంపిక చేయడం పట్ల వై. అశ్వర్థ నాయుడు కృతజ్ఞతలు తెలియజేశారు. పార్టీ తనపై ఎంతో నమ్మకంతో ఈ పదవికి ఎంపిక చేయడం పట్ల పార్టీ అభివృద్ధికి నిరం తరం కృషి చేయనున్నట్లు ఆయన తెలిపారు. ముఖ్యంగా మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డికి జిల్లా నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలియ జేశారు. భవిష్యత్తులో జిల్లాలో తన శక్తి మేర నాయకులతో కలిసి పార్టీ అభివృద్ధి కోసం కృషి చేయనున్నట్లు ఆయన తెలిపారు.

# ఎర్రగుడిలో కళ్యాణదుర్గం డివిజనల్ క్రికెట్ పోటీలు



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల పరిధిలో ఎర్రగుడి గ్రామంలో కళ్యాణదుర్గం డివిజనల్ క్రికెట్ పోటీలలో భాగంగా ఆదివారం రెండవ రోజు ఎర్రగుడి క్రీడా మైదానం నందు బెలుగుప్ప మండలం వి/ఎస్ రాయదుర్గం మండలాల మధ్య జరిగిన పోటీలో ముందుగా బ్యాటింగ్ చేపట్టిన రాయదుర్గం మండలం జట్టు నిర్ణీత 15 ఓవర్లలో నాలుగు వికెట్ల నష్టానికి 153 పరుగులు సాధించింది. రాయదుర్గం జట్టులో సునీల్ పిడి అత్యధికంగా 59పరుగులు సాధించి తమ జట్టు భారీ స్కోరు సాధించడానికి దోహద పడ్డాడు. ఆ తర్వాత బ్యాటింగ్ చేపట్టిన బెలుగుప్ప మండలం జట్టు 15 ఓవర్ల లో 9 వికెట్ల నష్టానికి 89పరుగులు సాధించి ఓటమి చెందింది. రేపు రాయదుర్గం మండలం కనేకల్ మండలాల మధ్య మొదటి సెమీఫైనల్ మ్యాచ్, బ్రహ్మసముద్రం మండలం, కుందుర్పి మండలాల మధ్య రెండో సెమీఫైనల్ మ్యాచ్ మధ్యాహ్నం క్రీడా మైదానం నందు జరుగును. ఈ కార్యక్రమంలో గోపాల్ రెడ్డి కళ్యాణదుర్గం డివిజనల్ కోఆర్డినేటర్, గోపాల్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు శంకరన్న పిడిలు కోటప్ప, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# తగ్గుపర్తి గ్రామంలో ఉచిత వైద్య శిబిరం



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని తగ్గుపర్తి గ్రామంలో మ్యాగ్నస్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ అనంతపూర్ వారి ఆధ్వర్యంలో రూరల్ ఫ్రీ హెల్త్ చెకప్ క్యాంప్ సర్పంచ్ కోనంకి మౌనిక ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామ సచివాలయం నందు ఉదయం నుండి మ్యాగ్నస్ సూపర్ స్పెషాలిటీ డాక్టర్లు రితీన్ చౌదరి, డాక్టర్ లిఖిత, వైద్య సిబ్బంది పాల్గొని వైద్య చికిత్సల కోసం వచ్చిన వారికి వైద్య పరీక్షలు నిర్వహించారు. వారికి బిపి, షుగర్, ఈసీజీ తదితర టెస్టులను చేసి అనారోగ్యంతో ఉన్నవారికి మందులను ఇవ్వడం జరిగింది. దీర్ఘకాలిక వ్యాధులు ఉన్నవారికి మ్యాగ్నస్ ఆసుపత్రిలో డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ కింద వైద్యం చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగల్ విండో అధ్యక్షులు దబ్బర వెంకట నాయుడు, సీనియర్ నాయకులు రాధాకృష్ణ, జయప్ప, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సాహిత్యం ప్రశ్నించే గొంతుక కావాలి



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : కవి దాదా ఖలందర్ రాసిన "మౌనం నా మతం కాదు" పుస్తకావిష్కరణ నగరంలోని డ్వామా సమావేశ హాలులో రాయపాటి శివయ్య అధ్యక్షతన ఆదివారం నిర్వహించారు. కవి తల్లిదండ్రులు మహమ్మద్ షరీఫ్, బానూబీ చేతుల మీదుగా పుస్తకం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి వరంగల్ నుంచి ముఖ్య అతిథి గా విచ్చేసిన కవి అన్వర్ మాట్లాడుతూ దాదాఖలేందర్ రాసిన "మౌనం నా మతం కాదు "అనే ఈ పుస్తకం నేటి అనాలోచిత పాలన వల్ల పెరుగుతున్న మూడాచారాలను నిరసించిందనీ తెలిపారు. తన కవితా వాక్యాల్లో పదునైన భావుకత, సమాజ హితాన్ని కోరేతత్వం ఉందని తెలిపారు. నేటి సమాజాన్ని తట్టి లేపడానికి సరైన సాహిత్యం ఎంతో అవసరమణి, కవి అన్న వాడెప్పుడూ సమాజం పట్ల అమితమైన అభిమానాన్ని, ప్రేమను ఏర్పరచుకున్నప్పుడే కవి తన బాధ్యతను కూడా సమాజం పట్ల చక్కగా నిర్వర్తిస్తూ ఉంటాడని తెలిపారు. తన కవిత్వం ద్వారా సామాజిక హితాన్ని కాంక్షిస్తున్న ఈ నవ యువ కవిని అభినందించారు. నాగేశ్వర చారి మాట్లాడుతూ కవికి పదునైన వాక్యమే కాదు పదునైన ఆచరణ కూడా ఉండాలనీ, మొహమాటానికి తావు లేకుండా తను అనుకున్నటువంటి విషయాన్నీ కవితా వాక్యాలుగా మలిచిన తీరు అద్భుతమని పేర్కొన్నారు. నేటి కవులు నిద్రలో ఉన్న లోకాన్ని తట్టి లేపడానికి ఇటువంటి సాహిత్యాన్ని చదవాల్సిన అవసరం ఉందన్నారు. రాయాల్సిన అవసరం ఉంది. కేవలం కవి తన వాక్యాల్ని కవితా రూపంలో రాసేసి వదిలేయడం కాదు ఆ కవితా వాక్యల్లో పేర్కొన్న అంశాలను ఆచరించి చూపే ప్రయత్నం చేయాలని పేర్కొన్నారు. ఈ కవితాసంకలనాన్ని కవి షమీవుల్లా సమీక్షించారు.

కవి అస్తిత్వ వాదాన్ని బలంగా వినిపించారని, కుటుంబం, పాఠశాల, సంఘం ఒకదానికొకటి తమ తమ పాత్రలను సక్రమంగా నిర్వర్తించాల్సిన అవసరాన్ని కవి తెలిపారు.సురగౌని రామకృష్ణ మాట్లాడుతూ సమాజం పట్ల బాధ్యత కలిగి ఉండేటటువంటి మనుషుల శాతం తగ్గుతున్న క్రమంలో కవి సమాజం కోసం నిరంతరం సమాజ శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని తన కలాన్ని గలాన్ని వినిపిస్తున్న పరిస్థితినీ గమనించవచ్చు. ఒక ధిటైన వాక్యాన్ని ఒక గంభీరమైన గలాన్ని వినిపించిన కవి దాదా ఖలందర్ తన చేతి నుంచి జాలువారిన "మౌనం నా మతం కాదు" అన్నటువంటి ఈ కవితా సంపుటి నేటి సమాజానికి ఆవశ్యకమైన రచన అన్నారు. ఈ సమావేశంలో ప్రముఖ రచయితలు రాచపాలెం చంద్రశేఖర్ రెడ్డి, శాంతి నారాయణ, రాజారాం, అంకే శ్రీనివాసులు, ఈడిగ నగేష్, జాబిలి చాంద్ భాష,కాశీపోగుల నగేష్, కిషోర్, అప్పిరెడ్డి హరినాథ్ రెడ్డి,తెలుగు వెలుగు టివి రెడ్డి, మధురశ్రీ,కుంచె లక్ష్మీనారాయణ,ఈడిగ రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో గాయపడి మృతి చెందిన కురుబ అశోక్ కుమార్

### మృతునికి భార్యతో పాటు ముగ్గురు చిన్నారులు



గోరంట్ల, మేజర్ న్యూస్ : గోరంట్ల పట్టణంలోని హిందూపురం రోడ్డులో గల మార్కెట్ యార్డ్ సమీపంలో శనివారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో సిరగం వాండ్లపల్లి గ్రామానికి చెందిన ఉల్లే వెంకటశివ కుమారుడు అశోక్ కుమార్ (30) తీవ్రంగా గాయపడి బెంగళూరులో యాస్టర్ ఆస్పత్రిలో చికిత్సలు పొందుతూ మృతి చెందడంతో స్వగ్రామంలో విషాద ఛాయలు అమలుకున్నాయి. ఈ నేపథ్యంలో ఆదివారం మృతుని స్వగ్రామమైన సిరిగం వాండ్ల పల్లిలో అశోక్ కుమార్ కు బంధుమిత్రులు బరువెక్కిన హృదయాల విషాదంతో అంత్యక్రియలు నిర్వహించారు. మృతునికి భార్య రాణితో పాటు చిన్నారులు సాకేత్, కుర్నల్, కమల్ దీప్ లు ఉన్నారు. మృతుడు అశోక్ కుమార్ ట్రాక్టర్ గ్యారేజ్ వద్దకు వెళ్ళి ద్విచక్ర వాహనంలో వెళుతుండగా పట్టణంలోని మార్కెట్ యార్డ్ సమీపం వద్ద నున్న మోర్ సూపర్ మార్కెట్ ఎదుట ఎదురుగా వెళుతున్న ముగ్గురు యువకులు అతివేగంతో ఒకే ద్విచక్ర వాహనంలో వెళ్తూ సడన్ గా కుడివైపు కు తిరగడంతో వెనక వైపు నుండి వస్తున్న క్షతగాత్రుడు అశోక్ కు తీవ్రగాయాలు అయినట్లు మృతుని బంధువులు తెలియజేశారు. చిన్న వయసులోనే ముగ్గురు పిల్లలకు తండ్రి మృతుడు అశోక్ దూరం కావడంపై ఇటు కుటుంబంలోనూ అటు గ్రామంలో అందరికంటా కన్నీరు తెప్పిస్తున్నాయి. ఆ చిన్నారి పిల్లలను చూసి బంధుమిత్రులు గ్రామ ప్రజలు విషాదంలో మునిగారు.

# కందికి 8000 మద్దతు ధర : ఏపీ మార్క్ ఫెడ్


పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : శ్రీ సత్య సాయి జిల్లాలో కంది పండించిన రైతులకు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం కనీస మద్దతు ధర రూ.8000 పై కంది కొనుగోలు చేయుటకు సదరు మండలాలలో ఆర్.యస్.కే లలో పేర్లను నమోదు చేసుకోనవలసినదిగా సూచించడం జరిగినదని కావున జిల్లాలో కంది పంట పండించిన ప్రతి రైతు తమ పేర్లను తమ తమ ఆర్.యస్.కే ల నందు ఈ నెల 15(రేపటి) నుండి నమోదు చేసుకోనవలసినదిగా కోరుతున్నట్లు ఏపీ మార్క్ ఫెడ్ జిల్లా మేనేజర్ ఎస్.గీతమ్మ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున రైతుల దీనిని వినియోగించుకోవాలని వారు కోరారు.

# జగన్ ముఖ్యమంత్రి కావాలి అని అయ్యప్ప దీక్ష



పెద్దవడుగూరు మేజర్ న్యూస్ : మండల పరిధిలోని లక్ష్మం పల్లి గ్రామానికి చెందిన వైయస్సార్ సిపి యువనేత హరికృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో 15 మంది అయ్యప్పలు గత 45 రోజులుగా దీక్ష ముగించుకొని అయ్యప్ప దర్శనానికి శబరిమలకు వెళ్లారు అక్కడ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావాలంటూ ఫ్లెక్సీలతో అయ్యప్ప దర్శనం కోసం శబరిమల వెళ్లారు ఈ సందర్భంగా హరికృష్ణ రెడ్డి మాట్లాడుతూ రాబోయే 2029 ఎన్నికలలో జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావాలంటూ మేము ఈ దీక్ష చేపట్టామని జగన్ ను ముఖ్యమంత్రిగా చూడడమే తమ ఆశయమని వారు తెలిపారు.

# జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వెంకట్ కు ఘన సన్మానం



గోరంట్ల, మేజర్ న్యూస్ : నూతనంగా ఎంపికైన తెలుగు దేశం పార్టీ వడ్డెర సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్, వడ్డెర్ల ముద్దుబిడ్డ వడ్డే వెంకట్ కు ఘనంగా సన్మానం చేశారు. అనంతపురం నగరంలోని వడ్డే వెంకట్ నివాసంలో మాజీ సర్పంచ్ నిడుమామిడిప్ప, తెలుగుదేశం పార్టీ యువ నాయకులు కమ్మలవాండ్లపల్లి నాగేంద్ర ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. అయనకు మిఠాయిలు తినిపించి గజమాలతో దుశ్యాలువా కప్పి ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు బివి చంద్ర, తెలుగుదేశం పార్టీ వడ్డెర సాధికార సమితి రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ పల్లపు మహేంద్ర, కమ్మలవాండ్లపల్లి గంగాధర్, కాలేకుంటపల్లి నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

### విద్యాబుద్ధులు నేర్పిన గురువులను సత్కరించిన పూర్వ విద్యార్థులు

### ప్రత్యేక ఆకర్షణగా సాంస్కృతిక కార్యక్రమాలు, సహా పంక్తి భోజనం



వజ్రకరూర్, మేజర్ న్యూస్ : మండల కేంద్రం వజ్రకరూర్ కాటా వెంకటప్ప జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2000 సంవత్సరంలో పదో తరగతి చదువుకున్న విద్యార్థులు ఒక చోట కలుసుకుని తమ ఆనందాన్ని పంచుకున్నారు. ఆదివారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం నిర్వహించారు. రెండున్నర దశాబ్దాల తరువాత పూర్వ విద్యార్థులు కలుసుకొని ఒకరినొకరు తమ యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో చదువుకుని ప్రభుత్వ ఉద్యోగాల్లో చేరిన వారు, మరోచోట స్థిరపడిన వారు, స్థానికంగా ఉన్న మరికొందరు అపూర్వ సమ్మేళనానికి హాజరయ్యారు. పాఠశాలలో వారు కూర్చున్న తరగతి గదుల్లో కలియతిరిగారు. తొలుత తమకు చదువు నేర్పిన ఉపాధ్యాయులు రామకృష్ణ, నాగరత్నమ్మ, త్యాగరాజు, రమణ కుమార్, జక్రియ, చంద్రశేఖర్, శకుంతల, పిఈటి ఆంజనేయులు, షేక్షావలి తదితరులను పూర్వ విద్యార్థులు సాదర ఆహ్వానం పలికి వేదిక వద్దకు తీసుకెళ్లారు. చదువుల తల్లి సరస్వతి దేవి, వినాయకుని చిత్రపటాలకు ప్రత్యేక పూజలు జరిపి ఆత్మీయ సమ్మేళనంలో తమకు విద్యాబుద్ధులు నేర్పిన పూర్వపు గురువులను శాలువలతో పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. గురువులు మాట్లాడుతూ పూర్వ విద్యార్థులు చదువులు నేర్పిన తమను గుర్తించి సత్కరించడం ఎంతో గొప్ప విషయంగా తెలిపారు. పూర్వ విద్యార్థుల ఆనందాల కలయికలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అనంతరం పూర్వ విద్యార్థులు పాఠశాలకు బెంచీలను బహుకరించి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. ఆత్మీయ సమ్మేళనానికి కృషి చేసిన పూర్వ విద్యార్థి ఓబుల పతిని మంజు, కిరణ్, నరేష్, గంగాధర్, షఫీ తదితర పూర్వ విద్యార్థులు ఘనంగా సత్కరించారు. చివరిగా ఆనాటి గురువులతో కలిసి పూర్వ విద్యార్థులు సహపంక్తి భోజనం చేశారు. గురువులతో కలిసి తీయించుకున్న స్వీయ చిత్రాన్ని పూర్వ విద్యార్థులు తమ వద్ద పదిలం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు స్వర్ణలత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





# టిడిపి అధికారంలో ఉంటేనే చెరువులకు నీరు

**- కక్కలపల్లి చెరువులో కృష్ణా జలాలకు జల హారతి ఇచ్చిన ఎమ్మెల్యే పరిటాల సునీత**

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉంటేనే చెరువులకు నీరు వస్తుందని, రైతులు సంతోషంగా ఉంటారని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. అనంతపురం రూరల్ మండల పరిధిలోని కక్కలపల్లి చెరువుకు కృష్ణా జలాలు చేరి, మరువ పారుతున్న సందర్భంగా ఆమె గ్రామానికి వచ్చారు. ముందుగా పరిటాల సునీతకు గ్రామస్తులు, స్థానిక టిడిపి నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం మహిళలతో కలిసి బోనాలు ఎత్తుకొని చెరువు వరకు ప్రదర్శన నిర్వహించారు. మహిళలతో కలిసి చెరువు వద్ద గంగమ్మకు బోనాలు సమర్పించి, గంగపూజ, జలహారతి నిర్వహించారు. మరువ పారుతున్న చెరువును చూసి గ్రామస్తులు ఎంతో ఆనందం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే పరిటాల సునీతకు, ముఖ్యమంత్రి చంద్రబాబుకు గ్రామస్తులంతా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో నియోజకవర్గంలో అన్ని చెరువులకు నీరు వచ్చేలా చర్యలు తీసుకున్నామన్నారు. ఆరోజు నీరు-చెట్టు పథకం కింద తోపుదుర్తి నుంచి బుక్కచెర్ల వరకు కాలువ తవ్వామన్నారు. ఆరోజు బిల్లులు రాకపోయినా.. ఈరోజు నీరు రావడం సంతోషంగా ఉందన్నారు. వాస్తవంగా పీఏబీఆర్ నుంచి ఈ చెరువుకు నీరు వచ్చేదని.. అయితే ప్రతి ఏటా ఆలస్యం జరుగుతున్నందున హంద్రీనీవా ద్వారా నీరు అందించాలని తోపుదుర్తి నుంచి బుక్కచెర్ల వరకు కాలువ తవ్వినట్లు చెప్పారు. ఇప్పుడు బుక్కచెర్ల, కాట్నే కాలువ, కక్కలపల్లి చెరువులకు నీరు చేరిందన్నారు. ఈ నీరు రావడానికి గ్రామంలో కొందరు చాలా కష్టపడ్డారని అన్నారు. పిఏబీఆర్ ద్వారా మరికొన్ని చెరువులకు నీరు అందాల్సి ఉందన్నారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సహకారంతో రాప్తాడు నియోజకవర్గంలో అన్ని చెరువులకు నీరు అందించామన్నారు. గత వైసిపి ప్రభుత్వంలో ఏ రోజు కూడా నీరు అందించాలన్న ఆలోచన కూడా చేయలేదని విమర్శలు చేశారు. కేవలం వర్షాధారంగా వచ్చిన నీరు తప్ప వారు ప్రత్యేకంగా చొరవ తీసుకొని చెరువులకు నీరు అందించిన పాపాన పోలేదన్నారు. త్వరలో అప్పర్ పెన్నార్ ప్రాజెక్టును కూడా పూర్తి చేసి రామగిరి ప్రాంతానికి కూడా నీరు ఇస్తామని ఎమ్మెల్యే సునీత స్పష్టం చేశారు.

## షిరిడి సాయిబాబాకు ప్రత్యేక పూజలు.



**మడకశిర, మేజర్ న్యూస్:** స్థానిక పట్టణం లో ప్రసిద్ధి చెందిన శ్రీ శిరిడి సాయిబాబా దేవస్థానంలో ఆదివారం వైయస్సార్సీపి నియోజకవర్గ యువ జన విభాగం అధ్యక్షులు కురుబ శేషాద్రి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో సాయిబాబా వారికి అదేవిధంగా మకర లింగేశ్వర స్వామి వారికి ఆలయ అర్చకులచే అభిషేక కార్యక్రమం నిర్వహించి అనంతరం స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆలయం లో అన్నదాన కార్యక్రమానికి తమ వంతుగా సహాయ సహకారాలు అందించిన దాతలకు, భక్తాదులకు వారి కుటుంబ సభ్యులందరికి సాయిబాబా ఎల్లవేళలా కాపాడుతూ, వారి కుటుంబానికి అష్టైశ్వర్యం, ఆరోగ్యం ప్రసాదించాలని ఆ దేవుణ్ణి ప్రార్థించానన్నారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు. వై జగదీష్, జయమ్మ, వేణుకుమార్, విజయ్ కుమార్. అనసూయ, సాయిచరణ్, సాహిత్య, ఆలయ అర్చకులు, భక్తాదులు తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధులకు నిరా శ్రయులకు దుప్పట్లు పంపిణీ



**కదిరి, మేజర్ న్యూస్ :** పట్టణంలోని శ్రీ శాంతినికేతన్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ ఆధ్వర్యంలో సంస్థ అధినేత మూమెంట్ సలీం భాష ఆదివారం అనాథ వృద్ధులకు యాచకులకు నిరా శ్రయులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం చలికాలం లో డిసెంబర్ నెలలో ప్రధాన కూలీలు ఉంటున్న అనాథ వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేస్తామని ఆయన అన్నారు ఆయన స్వయంగా తన సిబ్బందితో వెళ్లి ఆ యొక్క ఉన్నటు వంటి వృద్ధులకు అందరికీ దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కిరికెర వినాయకనగర్ అయ్యప్ప ఆలయంలో అన్నదానం

**పాత్రికేయుడు గోపాల్ కుటుంబ సభ్యుల సహకారం**



**హిందూపురం అర్బన్ మేజర్ న్యూస్ :** రూరల్ మండల కిరికెర గ్రామపంచాయతీ వినాయక నగర్ లోని శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమం సజావుగా సాగుతోంది. అయ్యప్ప స్వామి మాలధారణ భక్తులకు ప్రతి దినం మధ్యాహ్నం అన్నం, రాత్రి ఫలహారాలు అందిస్తున్నారు. అదేవిధంగా సడ్లపల్లి మాజీ కౌన్సిలర్, పాత్రికేయుడు గోపాల్ కుటుంబ సభ్యులు ఆదివారం అన్నదానం ఏర్పాటు చేశారు. ఆలయంలో స్వామివారికి వేద మంత్రాలతో అభిషేకాలు, అర్చనలు, ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో దాతలకు సన్మానం చేసి తీర్థప్రసాదాలు అందజేశారు.కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రెసిడెంట్ సదియప్పన్, గురుస్వామి జీటీ స్వామి, సర్పంచ్ భాగ్యమ్మ, వైఎన్ మూర్తి, పాత్రికేయులు రామాంజనేయులు, గంగప్ప తో పాటు భక్తులు భరత్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణా జలాలు రాక కోసం చెరువు పరిశీలించిన : మాజీ ఎమ్మెల్సీ గుండుమల



**అమరాపురం మేజర్ న్యూస్:** కర్ణాటక సరిహద్దుకు ఆనుకుని ఉన్న ప్రాంతం అమరాపురం చెరువుకు కృష్ణ జలాలు నింపాలని దృఢ సంకల్పంతో ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆశీర్వాదంతో మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి కృషి పట్టుదలతో అమరాపురం చెరువుకు కృష్ణ జలాలు హంద్రీనీవా పథకం ద్వారా తీసుకురావడం జరుగుతుంది అందులో భాగంగా ఈరోజు అమరాపురం చెరువులో కంప చెట్లను తొలగిస్తున్న పనులను పరిశీలించడం జరిగింది. గత టిడిపి ప్రభుత్వంలో మడకశిర నియోజకవర్గానికి కృష్ణ జలాలు ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు దక్కుతుందని, మళ్లీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చిట్టచివరి ఉన్న అమరాపురం చెరువుకు కృష్ణ జలాలు నింపే కార్యక్రమం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షులు గణేష్ దాసిరెడ్డి సింగిల్ విండో డైరెక్టర్ దాదా పీర్, బీసీ సెల్ తాలూకా అధ్యక్షుడు మారుతి ప్రసాద్, మాజీ జెడ్పీటీసీ నరసింహామూర్తి మాజీ ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు జయకుమార్ ఎస్సీ సెల్ తాలూకా అధ్యక్షుడు బిటి చెన్నప్ప , డీలర్ సంఘం అధ్యక్షుడు తిప్పేస్వామి ఉపాధ్యక్షుడు రాయుడు, తెలుగు యువత ఉపాధ్యక్షుడు రఘు యాదవ్, ఏపీ ఐసీసీ డైరెక్టర్ రామకృష్ణ, మాజీ సర్పంచ్ శకునప్ప టిఎన్టియుసి తాలూకా ఉపాధ్యక్షుడు మహాలింగప్ప, పంచాయతీ కన్వీనర్లు బిఎస్ నాగరాజు, తమ్మడే పల్లి నాగరాజు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు నాగరాజు, దాసరి రవికుమార్, క్లస్టర్ కో కన్వీనర్ మంజు తారక్, రామ్మూర్తి, వాల్మీకి నాయకుడు మంజునాథ్, నాగోనపల్లి మంజునాథ్, తమ్మరాయప్ప, డీలర్ మోహన్ కుమార్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో హాస్టల్ విద్యార్థులకు తీవ్ర గాయాలు

**ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ :** మండల సమీపంలోని ఎస్సీ హాస్టల్లో చదువు తున్న ఇద్దరు విద్యా ర్థులకు ఆదివారం జరిగిన రోడ్డు ప్రమా దంలో తీవ్ర గాయా లయ్యాయి. ఇందుకు సంబంధించి వివరాలు.. కస్తూరిబా బాలికల పాఠశాల ఎదురుగా ఉన్న సమీకృత హాస్టల్ నందు తొమ్మిదవ తరగతి చదువుతున్న నరసింహ 8వ తరగతి చదువుతున్న భార్గవ్ లు హాస్టల్లో ఉంటు న్నారు. ఆదివారం వీరు స్థానిక అయ్యప్ప స్వామి గుడి వద్దగిన్నెలలో అన్నం తెచ్చుకున్నారు. అయితే అన్నం తిని తిరిగి కాళీ గిన్నెలను గుడి వద్దకు చేర్చడానికి హాస్టల్లో పనిచేస్తున్న కామా టీతో కలిసి ద్విచక్ర వాహనంపై అయ్యప్ప స్వామి గుడి వద్దకు వెళుతుండగా మెయిన్ రహదారిపై కారు ద్విచక్ర వాహనాన్ని ఢీకొనడంతో వీరికి తీవ్ర గాయాలు అయ్యాయని అక్కడున్నవారు వెంటనే 108కి ఫోన్ ద్వారా తెలిపారు. సిబ్బంది చికిత్సలు నిర్వహించి కదిరికి తరలించారు. కదిరిలో చికిత్సలు పొందుతూ నరసింహ తలకు తీవ్ర గాయం కాగా మెరుగైన వైద్యం కోసం అనంతపురానికి తరలించి నట్లు కదిరి వైద్య సిబ్బంది తెలిపింది. విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ఆసుపత్రి వైద్యు లతో మాట్లాడి విద్యా ర్థులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. అలాగే ఈ సమస్య పట్ల ఆరా తీస్తున్నారు. ఇందుకు సంబంధించి పూర్తి వివరాలు అందించాలని వారు అధికారు లను ఆదేశించారు.

## ఘనంగా సంఘం డైరీ చైర్మన్ దూళిపాళ్ల నరేంద్ర జన్మదిన వేడుకలు

**కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్న సంగం డైరీ ఉద్యోగులు**



**తనకల్లు, మేజర్ న్యూస్ :** పొన్నూరు ఎమ్మెల్యే, సంగం డైరీ చైర్మన్ దూళిపాళ్ల నరేంద్ర జన్మదిన వేడుకలను ఆదివారం మండల కేంద్ర సమీపాన ఉన్న సంగం డైరీలో సూపర్వైజర్ శ్రీధర్ రెడ్డి కేక్ కట్ చేసి పంచిపెట్టారు. సందర్భంగా ఆర్ఎం వైపి వెంకటేశ్వర్లు, జోనల్ మేనేజర్ రావి బాలాజీ, ఇంచార్జ్ నాగరాజులు ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సంద ర్భంగా అతిథులు మాట్లాడుతూ పరాకు వాండ్లపల్లి బి ఎం సి పరిధిలోని తనకల్లు, నల్లచెరువు, ములకల చెరువు తదితర మండలాల నుంచి ప్రతిరోజు 15000 లీటర్లకు పైగా పాల ఉత్పత్తులు జరుగుతోందని తెలిపారు. సంఘం డైరీ ఏర్పాటు కారణంగా 1600 మంది రైతులు లబ్ధి పొందుతున్నారని వివరించారు. అలాగే రైతులకు బిల్లులు చెల్లింపులు పక్కా జరుపుతున్న కారణంగా రైతులు సైతం హర్ష వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. సంగం డైరీ రాకమునుపు రైతులు పాలను విక్రయించాలంటే నానా ఇబ్బందులు పడేవారని.. సంఘం డైరీ రాకతో పాడి రైతులు తమ పాల డైరీ కి పోస్తూ వారు సైతం లబ్ధి పొందుతున్నారని కొనియాడారు. సంఘం డైరీ చైర్మన్ నరేంద్ర మరిన్ని జన్మదిన వేడుకలు జరుపుకోవాలని, రైతులకు మరింత లబ్ధి చేకూర్చాలని వారు ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఉద్యోగులు బాదుల్లా, పవన్, సుదర్శన్ రెడ్డి, జీవన్, ప్రవీణ్ కుమార్ రెడ్డి, సంతోష్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పై సోషల్ మీడియాలో అసభ్య కర పోస్టులు పెట్టిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి



**కదిరి, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ను కించపరుస్తూ సోషల్ మీడియాలో అసభ్య కరంగా, అసంబద్ధంగా పోస్టులు పెడుతున్న వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆదివారం కదిరి జనసేన పార్టీ ఇంచార్జ్ ప్రసాద్ ఆధ్వర్యంలో కిన్నెర నాగమహేశ్వర్, ఈటి లోకేశ్వర్ కలిసి కదిరి రూరల్ సీఐ నాగేంద్ర కు ఫిర్యాదు చేశారు. గాండ్లపెంట మండలం చామలగొందికి చెందిన హరి నాయు డు, ఇతరులు సోషల్ మీడియా వేదికగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పై అసభ్యకర పోస్టులు చేస్తూ ప్రజల్లో అపోహలు సృష్టిస్తు న్నారని, ఇటువంటి చర్యలు ప్రజాస్వామ్యా నికి విరుద్ధమని ఫిర్యాదులో పేర్కొ న్నారు. భవిష్యత్తులో ఇలాంటి దుష్ప్రచా రాలకు అవకాశం లేకుండా కఠినంగా శిక్షించాలని జనసేన నాయకులు కోరారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయ కులుకాయల చలపతి, రాజేంద్ర ప్రసాద్, చక్కా రమణ, సాకే రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## హిందూ సనాత ధర్మాన్ని కాపాడండి



**పెద్దవడుగూరు మేజర్ న్యూస్:** ధర్మాన్ని ఆచరించండి ధర్మమే మిమ్మల్ని కాపాడుతుంది అని అచలానంద ఆశ్రమం పీఠాధిపతి వి రిజానంద తీర్థ మహాస్వామి ప్రజలకు సూచించారు ఆదివారం మండల కేంద్రంలోని సరస్వతీ పాఠశాల మరియు దిమ్మగుడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో జరిగిన హిందూ ఆత్మీయ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు అనంతరం ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ప్రతి హిందువు తాము తమ పిల్లలకు భగవద్గీత ప్రతిరోజు పఠనంతో పాటు ఆచరించడం వలన మంచి ప్రవర్తన కలిగి ఉంటారన్నారు అన్ని మతాలను మరియు అన్ని వర్గాలను గౌరవించాలని మన హిందూ సనాత సూచిస్తుంది తరతరాలుగా ఇతర మతాలు సెక్యులర్ వాదులు హిందూ సనాత ధర్మంపై దాడి చేస్తున్న కూడా నేటికీ మన హిందూ ధర్మం నిలబడే ఉందంటే హిందూ ధర్మం యొక్క గొప్పతనం మనం తెలుసుకోవచ్చు అనంతరం చిన్నారులు ప్రదర్శించిన రామాయణ లఘు నాటకం ప్రేక్షకులను ఆకట్టుకుంది అనంతరం పీఠాధిపతిని సన్మానించడం జరిగింది.

# నిర్లక్ష్యం నీడన ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి

## ఆగని వసూళ్ల పర్వం
## పారిశుద్ధ్యం అస్తవ్యస్తం

**అనంతపురం, మేజర్ న్యూస్, డిసెంబర్ 14**

నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి లో నూతనంగా బాధ్యతలను స్వీకరించిన సూపరింటెండెంట్ కు సమస్యలు స్వాగతం ఇస్తున్నాయి. ఆసుపత్రి ప్రాంగణంలో అనేక ఇబ్బందులు, పెను సవాళ్లు తో సతమతం చేస్తున్నాయి. వైద్యులు, వైద్య సిబ్బంది సేవలలో తీవ్ర నిర్లక్ష్యం ఒక పక్క ఉండగా మరో పక్క అవినీతి విలయ తాండవం ఆడుతోంది. అదేవిధంగా ఆసుపత్రి ప్రాంగణం లో పారిశుధ్యం అస్తవ్యస్తంగా మారింది. ఆసుపత్రిలో సరైన విధంగా మౌలిక వసతుల కల్పనలో పూర్తిగా విఫలమైన నేపథ్యంలో ఆసుపత్రిలో కనీస వ్యవహారం కూడా అందుబాటులో లేదంటూ అనేక విమర్శలు ఉన్నాయి. దీంతో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో విధులు నిర్వహించాలంటేనే భయపడే పరిస్థితి రాష్ట్ర వ్యాప్తంగా కొనసాగుతోంది. ఇటీవల నిర్వహించిన కౌన్సిలింగ్లో అనంతపురం అంటేనే భయపడే పరిస్థితి నెలకొంది.

### మౌలిక వసతుల కల్పన అంతంత మాత్రమే..

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో మౌలిక వసతుల కల్పన పూర్తిగా చిన్న భిన్నంగా మారింది. వైద్య సేవలు హారోహారి అని చెబుతున్న నేపథ్యంలో కనీసం రోగులను తరలించేందుకు వీల్ చైర్లు, స్ట్రెచ్చర్లు కూడా అందుబాటులో లేక రోగులు వారి సహాయకులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కనీసం వాటిని తీర్చేందుకు తగిన చొరవ చూపాల్సిన అధికార యంత్రాంగం దాతల సహకారంతో వచ్చిన వాటిని రోగులకు అందుబాటులో ఉంచకుండా గుట్టుచప్పుడు కాకుండా అమ్మేశారని విమర్శలు వినిపిస్తున్నాయి. అదేవిధంగా ఆసుపత్రి ప్రాంగణంలో నీటి సౌకర్యం తో పాటు మలమూత్ర విసర్జనకు కూడా పరిగెత్తాల్సిన పరిస్థితి నెలకొంది. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో నిత్యం ఇబ్బందుల పడడం తప్ప వాటిని తీర్చే వారే కరువయ్యారు. అనేక రకాలుగా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి వనరులు సమకూరుతున్న ఏమాత్రం వాటి వల్ల ఉపయోగం లేకుండా పోయిందంటూ దాతలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



### పార్కింగ్ అస్తవ్యస్తం

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ప్రాంగణంలో అత్యంత ప్రధానమైన సమస్య పార్కింగ్ అంటూ రాష్ట్రవ్యాప్తంగా ఈ అంశం అత్యంత చర్చనీ అంశంగా మారింది. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి వచ్చేవారు అనేక ఇబ్బందులు పడడమే తప్ప వారికి ఏ రోజు కూడా ఉపశమనం లేని పరిస్థితి పెద్ద ఎత్తున కనిపిస్తోంది. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ప్రాంగణంలో ఇష్టానుసారంగా నిర్మాణాలను చేపట్టడం ద్వారా ఉన్నతాధికారులు సదరు కాంట్రాక్టర్ తో పెద్ద మొత్తంలో వసూళ్లకు పాల్పడిన నేపథ్యంలో నిర్మాణాలు పెద్ద ఎత్తున సాగాయి. ఎలాంటి నిబంధనలన పాటించకుండా ఇష్టం వచ్చినట్లుగా ఆసుపత్రి ప్రాంగణంలో నిర్మాణాలను చేపట్టి కనీస వ్యవహారాలలో తీవ్ర ఇబ్బందులకు గురి చేశారు. దీంతో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో పార్కింగ్ లేక రోగులు వారి సహాయకులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో పార్కింగ్ తో పాటుగా పారిశుద్ధ్యం పూర్తిగా అస్తవ్యస్తంగా మారింది. కనీసం ఆయా వార్డులలో పారిశుద్ధ్యన్ని పూర్తిగా తప్పుదోవ పట్టించిన నేపథ్యంలో వార్డులు పూర్తిగా దుర్వాసనలను వెదజల్లుతున్నాయి. ప్రస్తుత కాంట్రాక్టర్ ఇష్టమొచ్చినట్లుగా వ్యవహరిస్తూ కార్మికుల పట్ల తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్న నేపథ్యంలో ఆసుపత్రిలో ఘర్షణలు ఆందోళనలు ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. ఆసుపత్రి ప్రాంగణాన్ని నిత్యం ఘర్షణలకు నిలయంగా మార్చేశారని విమర్శలు వినిపిస్తున్నాయి.



### గ్రూపులతో సతమతం........

నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో వైద్యుల మధ్య సఖ్యత లేకపోవడం ఒక వర్గం వారు మరో వర్గానికి ఏ మాత్రం సపోర్ట్ చేయకపోవడంతో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో వ్యవహారం అద్వాన్నంగా తయారైంది. ఒక వర్గం వారు అధికారం చేపట్టిన నేపథ్యంలో మరో వర్గం వారు కనీసం వారికి బాసటగా నిలవడం లేదంటూ అనేక ఆరోపణలు పెద్ద ఎత్తున వినిపిస్తున్నాయి. దీంతో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని ఒక వర్గం వారికి మరో వర్గం వారు గ్రూపులుగా విడిపోయి ఎవరికి వారు యమునా తీరుగా ప్రవర్తిస్తున్నారు. దీనివల్ల ఆసుపత్రిలో వ్యవహారాలు పూర్తిగా చేయి దాటిపోయి ఉన్నతాధికారులు కనీసం ఏమీ చేయలేని దౌర్భాగ్యమైన పరిస్థితుల్లో దిగజారిపోయారు. దీంతో వైద్యుల మధ్య సఖ్యత లేకపోవడంతో అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి నెలకొంది. వైద్యులు వైద్య సేవలను తప్ప మిగతా వ్యవహారాలలో తలదూర్చడంతో అనేక ఇబ్బందులు పడుతున్నారు.

### వసూళ్లకు కొదవే లేదు...

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో కిందిస్థాయి నుంచి పై స్థాయి వరకు అధికారులు పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్న నేపథ్యంలో కింది స్థాయికి సిబ్బంది వసూళ్లకు యదేచ్ఛగా పాల్పడుతున్నారు. శనివారం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని అత్యవసర వైద్య విభాగం నుంచి ఆసుపత్రి ప్రాంగణంలోని వార్డుకు తరలించేందుకు ఆక్సిజన్ తో తీసుకువెళ్తే 200 రూపాయలను, కేవలం స్ట్రెచ్చర్ మీద తీసుకు వెళ్లడం కోసం వంద రూపాయలు అందించాలని డిమాండ్ చేశారు. వీటన్నింటికీ ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని ఓ ఉన్నతాధికారిని కనుసన్నలలో ఈ వ్యవహారం సాగుతోందని దీంతో ఇష్టం వచ్చినట్లుగా కిందిస్థాయి సిబ్బంది వ్యవహరిస్తున్నారంటూ విమర్శిస్తున్నారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో జరుగుతున్న దౌర్భాగ్యమైన పనులకు ఉన్నతాధికారుల వ్యవహారమే ప్రధాన అంశం అంటూ విమర్శిస్తున్నారు. దీంతోపాటుగా ఆయా విభాగాలలో విధులు నిర్వహించాల్సిన ఉద్యోగులు విధులు పట్ల తీవ్ర నిర్లక్ష్యం చేస్తూ వ్యవహరిస్తున్నారని విమర్శిస్తున్నారు.

**ప్రస్తుత వ్యవహారంలో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి నూతన సూపరింటెండెంట్ గా బాధ్యతలు స్వీకరించిన వారికి పెను సవాళ్లే అంటూ అంటున్నారు. వీటిని అధిగమించేందుకు వారు వ్యవహరించే తీరే ప్రధానమని చెబుతున్నారు. భవిష్యత్తు ఏ విధంగా తీర్చిదిద్దుతారో వేచి చూద్దామంటూ పెద్ద ఎత్తున ఆశలు రేకెత్తిస్తున్నాయి.**

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116



## మున్సిపల్ నిధులతో సోలార్ యూనిట్ ఏర్పాటు

**- స్థలపరిశీలన చేసిన మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి**

**తాడిపత్రి, మేజర్ న్యూస్:** పట్టణంలోని నందలపాడు పరిసర ప్రాంతంలో పురపాలక ఆధ్వర్యంలో సోలార్ యూనిట్ ఏర్పాటు కోసం మున్సిపల్ చైర్మన్ జేసి ప్రభాకర్ రెడ్డి ఆదివారం స్థల పరిశీలన చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ అధికారులతో కలిసి సోలార్ యూనిట్ విస్తీర్ణం ఏర్పాటు కోసం పూర్తిస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ మున్సిపాలిటీలో గాని సోలార్ యూనిట్ ఏర్పాటు చేయలేదని గుర్తు చేశారు. సోలార్ యూనిట్ ఏర్పాటుతో మున్సిపాలిటీలో ఆదాయం పెరిగి విద్యుత్ చార్జీల తగ్గింపు, విద్యుత్ అంతరాయం లేకుండా ఉంటుందని తెలిపారు. తాడిపత్రి మున్సిపాలిటీ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు వెళుతున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శివరామకృష్ణ మున్సిపల్ వైస్ చైర్మన్లు, టిడిపి కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పొగ మంచుతో వాహనదారులు జాగ్రత్త వహించాలి

### ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేసిన డిఎస్పి రవిబాబు





**కళ్యాణదుర్గం, మేజర్ న్యూస్ :** కళ్యాణదుర్గం, రాయదుర్గం డివిజన్ పరిధిలోని దట్టమైన పొగతో మంచు కప్పేస్తుండడంతో, ప్రయాణికులు, ద్విచక్ర వాహనాదారులు, ప్రజలు అప్రమత్తంతో సురక్షిత ప్రయాణం చేయడానికి జాగ్రత్తలు పాటించాలని కళ్యాణదుర్గం డిఎస్పి రవిబాబు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా డిఎస్పి రవిబాబు మాట్లాడుతూ ఉదయం ఎక్కువ పొగ మంచు వ్యాపించడంతో, డివిజన్ పరిధిలోని ప్రధాన రహదారిలో దారి కనిపించకపోవడం, రహదారులపై అటు, ఇటు వస్తున్న వాహనాలను గుర్తుపట్టడంలో కాస్త గందరగోళంగా నెలకొన్న పరిస్థితులు వాహనదారులు, చోదకులు, ప్రజలు అప్రమత్తతో తప్పనిసరి వేకువ జామున సమయంలో జాగ్రత్తగా సురక్షిత ప్రయాణం చేయాలని, ఉదయం 10గంటలపై నుంచి సాయంత్రం నాలుగు గంటల లోపల ప్రయాణం చేసుకోవాలని, ఏదైనా తప్పనిసరి పరిస్థితుల్లో మాత్రమే ప్రజలు బయటకు రావాలని, ఇలాంటి సమయంలో ప్రజలు గమనించి అత్తవసరమైతే తప్ప ప్రజలు బయటకు రావద్దని డీఎస్పీ రవిబాబు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ద్విచక్ర వాహనాలను, మైనర్ బాలురకు ఇవ్వకూడదని, వాహనాలు నడిపే తప్పుడు ఫోన్లో మాట్లాడుకుంటూ నడపాలన్నారు. ప్రతి వాహనాలకు తప్పనిసరిగా వాహన లైసెన్సులతో పాటు, డ్రైవర్ లైసెన్సులు ఉండాలని డిఎస్పి పేర్కొన్నారు. దట్టమైన పొగమంచు ఎక్కువ కావడంతో, ఎదురు వస్తున్న వాహనాలు కనపడక, ప్రమాదం జరిగే అవకాశాలు ఉన్నాయని డిఎస్పి ప్రజలకు సూచించారు. ద్విచక్ర వాహనంలో ప్రయాణించే వాహనదారులు, తప్పనిసరిగా శిరస్త్రాణం ధరించాలన్నారు. శిరస్త్రాణం ధరించి ఎంతో విలువైన ప్రాణాలను వాహనదారులు కాపాడుకోవాలని డీఎస్పీ రవిబాబు ద్విచక్ర వాహనదారులకు పలు సూచనలు చేశారు. అనంతరం నియోజకవర్గంలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన, మట్కా, పేకాట తదితర కార్యకలాపాలు చేపడితే చట్టపరమైన చర్యలు చేపడతామని డీఎస్పీ రవిబాబు హెచ్చరించారు. నియోజకవర్గంలో మట్కా, మద్యం, పేకాట తదితర కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై పోలీసులకు సమాచారం ఇవ్వాలని, సమాచారం అందించిన వ్యక్తులను పోలీసులు గోప్యంగా ఉంచుకుంటామని డీఎస్పీ వి రవిబాబు తెలిపారు.

## నేడు ఎంపీడీవో కార్యాలయంలో ప్రజా దర్బార్

**రాయదుర్గం రూరల్ మేజర్ న్యూస్:** రాయదుర్గం మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయంలో నేడు ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో కొండన్న తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు హాజరై ప్రజా సమస్యల పరిష్కారం పై వస్తున్న ఫిర్యాదులను స్వీకరించి పరిష్కారం దిశగా అడుగు వేస్తారని అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు



## విద్యార్థి చదువుకి నిత్య సురభి చేయూత..

**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్, పుట్టినిల్లు ఆశ్రమ ఆధ్వర్యంలో చైర్పర్సన్ డాక్టర్ .ఎస్. నిర్మలమురళి చేతుల మీదగా బీటెక్ చదువుతున్న విద్యార్థినికి రూ.10 వేల ఆర్థిక సహాయం అందించారు. ట్రస్టు సభ్యులు కుసుమ వారి నాన్న మద్దిలేటి వర్థంతి సందర్భంగా బీటెక్ చదువుతున్న విద్యార్థినికి సహకారం అందించారు. బీటెక్ చదువుతున్న విద్యార్థిని చదువులో బాగా రాణిస్తోంది. అయితే ఆర్థిక ఇబ్బందుల కారణంగా చదువు మానేయాలని నిర్ణయించుకుంది. ఈ నేపథ్యంలో విషయం నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్ చైర్పర్సన్ నిర్మలమురళికి విషయం తెలియడంతో... నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్ అలాగే ఏయిమ్ ఫర్ సేవా స్వామి దయానంద సరస్వతి ఆశ్రమం నిర్వాహకులు చక్రపాణి సంయుక్తంగా కలిసి ఆదివారం పుట్టినిల్లు ఆశ్రమంలో విద్యార్థినికి రూ.10 వేలు చదువు కోసం ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు దుర్గమ్మ తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థుల కోరిక నెరవేర్చిన ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజు

**గుడిబండ మేజర్ న్యూస్:-** గుడిబండ కేంద్రంలో ఉన్న ఎం.జె.పి పాఠశాల, కళాశాల విద్యార్థులు సెలవు రోజున బయటకు తీసుకెళ్లాలన్న కోరికను ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజు నెరవేర్చారు. హనుమాన్ థియేటర్ యాజమాన్యంతో చర్చించి, ప్రత్యేక బస్సు సౌకర్యం కల్పించి, విద్యార్థులను క్షేమంగా తీసుకెళ్లి తిరిగి పాఠశాలకు చేర్చేలా ఏర్పాట్లు చేశారు.ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ, గతంలో ఎవరూ తమ పాఠశాలపై ఈ స్థాయిలో శ్రద్ధ చూపలేదని, అయితే ఎమ్మెల్యే రాజు ఇప్పటికే 15 సార్లు పాఠశాల సందర్శించి, విద్యా ప్రమాణాల మెరుగుదలపై ఉపాధ్యాయులతో చర్చించారని తెలిపారు. మెనూ ప్రకారం భోజన సదుపాయాల అమలును పరిశీలించి, తమ అభిప్రాయాలను స్వీకరించిన ఎమ్మెల్యేకు వారు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, రాష్ట్ర కుంచిటిగవక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యే వ్యక్తిగత సహాయకులు, మండల అధ్యక్షులు లక్ష్మీనరసప్ప, సింగల్ విండో అధ్యక్షులు మద్దనకుంటప్ప, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు మంజునాథ్, లింగాయత్ సంఘం అధ్యక్షుడు దుర్గేష్, ఎంపీటీసీ శశిధర్, ప్రధాన కార్యదర్శి శ్రీనాథ్ మూర్తి,తదితరులు పాల్గొన్నారు.



## బెరాక ప్రార్ధన మందిరంలో నూతన కమిటీ ఎన్నిక

**తాడిపత్రి, మేజర్ న్యూస్:** తాడిపత్రి పట్టణంలోని సంజీవ్ నగర్ 3వ రోడ్డు నందు ఉన్న బెరాకా ప్రార్ధన మందిరంలో ది సొసైటీ ఆఫ్ ట్రస్టీస్ ఆఫ్ ఇండిజీనస్ చర్చెస్ ఇన్ ఇండియా (రి. నం. 114/1971) ఆధ్వర్యంలో ఆదివారం నూతన కమిటీ ఎన్నుకున్నారు.కొంతకాలంగా ఈ చర్చి లో అడ్మినిస్ట్రేషన్ విషయం లో కొన్ని గొడవలు జరుగుతూ ఉండేవి. అయితే వీటన్నింటికీ ముగింపు పలుకుతూ సొసైటీ పెద్దలు మరియు లీగల్ రెప్రజెంటేటివ్ రాగి వీరాచారి బెరాకా చర్చికి బ్రదర్. డేవిడ్ వర ప్రసాద్ ను పాస్టర్ గా నియమించారు. అదేవిధంగా ఏడు మంది సభ్యులను ఏ. బాబు, డి. కుమార్, ఈ. రాజేష్, కె. మల్లయ్య, పి. కంబగిరి స్వామి, ఎస్. భాస్కర్, కె. మహేశ్వర్ రెడ్డి లను సంఘ పెద్దలుగా నియమించారు. ఈ సంఘ సమస్యలను పరిష్కరించటం లో సహకరించిన ప్రజా ప్రతినిధులకు మరియు పోలీసు వారికి హైదరాబాద్ నందు గల హెడ్ ఆఫీస్ హెబ్రోను ప్రతినిధులు రాయలసీమ కో ఆర్డినేటర్ టైటస్, రవి తిమోతి, ఇమ్మానుయేల్ మరియు స్థానిక సంఘ సభ్యులందరూ కృతజ్ఞతలు తెలియజేశారు.

## కెప్టెన్ దీపిక కుటుంబానికి గృహోపకారణాలు

### జనసేన నాయకులు అందజేత



**అమరాపురం మేజర్ న్యూస్ డిసెంబర్ 14:** అందుల మహిళా ప్రపంచ క్రికెట్ కప్ గెలిచిన జట్టు సభ్యులు దీపిక ఇళ్లకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొనిదెల పవన్ కళ్యాణ్ గృహోపకారణాలు పంపించారు. ఆ క్రికెట్ జట్టుతో ఆయన శుక్రవారం భేటీ అయిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా ఆ కుటుంబాలకు ఆర్థిక స్థితిగతులు ఆయన దృష్టికి తీసుకురావడంతో శ్రీ సత్య సాయి జిల్లా, మడకశిర నియోజకవర్గం, అమరాపురం మండలం, హేమావతి పంచాయితీ, తంబాలహట్టి గ్రామ దీపిక కుటుంబానికి జనసేన పార్టీ నాయకుల ద్వారా వంట సామాగ్రి మరియు టీవీ, టేబుల్ ఫ్యాన్, మిక్సర్ గ్రైండర్, కుర్చీలు, చాపలు, స్టీల్ ప్లేట్లు, ప్రెషర్ కుక్కర్లు, ఎల్ఈడి బల్బులు, ఇస్త్రీ పెట్టి, పాత్రలు, దుప్పట్లు, దిండులు, కుటుంబం మొత్తానికి కొత్త వస్త్రాలు పంపించారు. శనివారం సాయంత్రానికి దీపిక కుటుంబానికి చేరవేశారు. అనంతరం వారు మాట్లాడుతూ క్రికెటర్ కెప్టెన్ దీపిక కు క్రీడాకారుల కోట కింద కొత్త గృహాన్ని నిర్మించి ఇచ్చేలా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశించినట్లు దీపిక తల్లిదండ్రులు చిక్కతిమ్మప్ప చిత్తమ్మలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అహుడా చైర్మన్, జనసేన జిల్లా అధ్యక్షుడు టిసి వరుణ్, నియోజకవర్గ సమన్వయకర్త రంగస్వామి, జనసేన సీనియర్ నాయకుడు ఆనంద్ కృష్ణ, గుడిబండ మండలం అధ్యక్షుడు మంజునాథ్, అమరాపురం మండలం మండల నాయకులు శివకుమార్ యాదవ్, సింగల్ విండో డైరెక్టర్ ధనుంజయ, మండల ఉపాధ్యక్షుడు అనిల్, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధ్యాయల సమస్యలు పరిష్కారిచాలి.. ఎపి వైయస్ఆర్ టిఎఫ్

అనంతపురం విద్య, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ ఎస్ సి ఈ ఆర్ టి డైరెక్టర్ యం. వెంకట కృష్ణారెడ్డి ని . రాష్ట్ర ఆంధ్రప్రదేశ్ వైయస్ఆర్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కె . ఓబుళపతి, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు రాజ మోహన్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఇ. సి. విశ్వనాథ రెడ్డి, చల్లా ప్రసాద్ రెడ్డి, అల్తాఫ్ ఉస్సేన్ తదితరులు కలిశారు. ఉపాధ్యాయులు , విద్యారంగం అభివృద్ధి కోసం చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. అందుకు వారికి ఘన సన్మానం చేసి ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారించాలని విజ్ఞప్తి చేశారు.

## శుభ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి



**అమరాపురం మేజర్ న్యూస్ డిసెంబర్ 14:** మండల పరిధిలోని తెలుగుదేశం పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ శివరాజ్ , శుభకార్యాల్లో పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు అదేవిధంగా అగ్రహారం గ్రామంలో శుభకార్యంలో వధువు వధూవరులను ఆశీర్వదించి దీవించారు. పూల మాలలు వేసి శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. అమరాపురం పట్టణంలో ఎస్ఎం బేకరీ ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు సింగల్ విండో అధ్యక్షులు గణేష్, తాలూకా బీసీ విభాగం అధ్యక్షుడు మారుతి ప్రసాద్, మాజీ జెడ్పిటిసి నరసింహామూర్తి,మాజీ ఎస్సీ సెల్ నియోజకవర్గం అధ్యక్షుడు జయకుమార్,, సింగల్ విండో డైరెక్టర్ దాదా పీర్,ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు బిటి చెన్నప్ప, మాజీ సర్పంచ్ శకునప్ప, తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు నాగోనపల్లి మంజునాథ్, వాల్మీకి నాయకుడు మంజునాథ్, రఘు, డీలర్ సంఘం అధ్యక్షుడు తిప్పేస్వామి ఉపాధ్యక్షుడు రాయుడు, క్లాస్ వన్ కాంట్రాక్టర్ గుండుమల జయప్ప, ఎస్ ఎం బేకరీ నిర్వాకుడు నాగరాజు, రవికుమార్, మహేంద్ర గ్రానైట్, నాగభూషణ్, మాజీ ఎంపీపీ రామిరెడ్డి తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పామిడిలో సైకో రవి బీభత్సం!!



**కత్తితో పోలీసులపై దాడి , జీప్ ధ్వంసం!!**
**తృటిలో తప్పించుకున్న కానిస్టేబుల్ శ్రీనివాసులు!!**
**ఎస్పీకి మెసేజ్.. ప్రత్యేక దర్యాప్తు ఆదేశాలు!!**



**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్:** అనంతపురం జిల్లా పామిడి మండలంలో సైకో రవి పోలీసులపై చేసిన దాడి సంచలనం సృష్టించింది. కత్తితో కానిస్టేబుల్‌పై దాడికి యత్నించడమే కాకుండా, పోలీస్ జీప్‌ను ధ్వంసం చేయడం తీవ్ర ఉద్రిక్తతకు దారి తీసింది. ఈ ఘటనలో మామిడి ఎస్సై పరిధికి చెందిన కానిస్టేబుల్ శ్రీనివాసులు తృటిలో ప్రాణాపాయం నుంచి తప్పించుకున్నారు. రెండు రోజుల క్రితం అనంతపురం నగరంలోని రెండో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో రైల్వే ఎస్సై మెడలోని బంగారు చైన్ చోరీకి పాల్పడి వీరంగం సృష్టించిన రవిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అనంతరం అతడి అసహజ ప్రవర్తనను గమనించిన రెండో పట్టణ పోలీసులు గార్లదిన్నె పోలీస్ స్టేషన్ కు పంపించారు. అక్కడి నుంచి కల్లూరు ప్రాంతానికి చేరుకున్న రవి, తన భార్యతో కలిసి పలు వాహనాలను ధ్వంసం చేసి ,పలు షాప్ లను ధ్వంసం చేశారు...ప్రజల్లో భయాందోళనలకు కారణమయ్యాడు. నిన్న విచారణ నిమిత్తం పామిడి పోలీసులు రవిని తీసుకెళ్లే ప్రయత్నం చేయగా, ఒక్కసారిగా కత్తితో కానిస్టేబుల్ శ్రీనివాస్‌పై దాడికి యత్నించాడు. అదే సమయంలో పామిడి ఎస్సై రవి ప్రసాద్‌పై రాళ్లతో దాడి చేశాడు. ఈ ఘటనలో పోలీస్ జీప్ అద్దాలు పూర్తిగా ధ్వంసమయ్యాయి. అప్రమత్తమైన పోలీసులు తీవ్ర శ్రమతో రవిని అదుపులోకి తీసుకున్నారు. సైకో రవి పై ఇప్పటివరకు ఐదు క్రిమినల్ కేసులు నమోదు అయినట్టు పోలీసు వర్గాలు వెల్లడించాయి. దొంగతనాలు, వాహనాల దొంగతనాలకు సంబంధించిన కేసులు ఉన్నప్పటికీ, చట్టాన్ని లెక్కచేయకుండా స్వేచ్ఛగా తిరుగుతూ మళ్లీ మళ్లీ నేరాలకు పాల్పడుతున్నాడని సమాచారం. నిన్న రాత్రి అతడిని అరెస్ట్ చేసిన పోలీసులు కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించారు. ఇదిలా ఉండగా, తన భార్యను రైల్వే పోలీసులు రేప్ చేశారని జిల్లా ఎస్పీకి రవి మెసేజ్ పంపినట్టు సమాచారం. ఈ ఆరోపణలపై కూడా జిల్లా ఎస్పీ స్వయంగా స్పందించి, ప్రత్యేక దర్యాప్తు చేపట్టినట్టు తెలుస్తోంది. పామిడి ఘటనతో జిల్లా వ్యాప్తంగా భద్రతపై ఆందోళనలు వెల్లువెత్తుతున్నాయి.

# యూకేలో జగనన్న పుట్టినరోజు వేడుకలు

**-అభివృద్ధి అంటే ప్రభుత్వ ఆస్తులను ప్రైవేట్ చేతులకు అప్పగించడం కాదు.**

**-వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎన్నారై కోఆర్డినేటర్ ఆలూరు సాంబశివారెడ్డి**



**బుక్కరాయ సముద్రం మేజర్ న్యూస్ :** యూకేలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. పెద్ద సంఖ్యలో హాజరైన వైఎస్సార్సీపీ ఎన్నారై నేతలు, కార్యకర్తలు. ఈ కార్యక్రమానికి హాజరైన వైఎస్సార్సీపీ ఎన్నారై కోఆర్డినేటర్ ఆలూరు సాంబశివారెడ్డికి,యూకే వైఎస్సార్సీపీ ఎన్నారై నేతలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎన్నారై నేతలతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం కేవలం పుట్టినరోజు వేడుకగా మాత్రమే కాకుండా, ప్రజల కోసం నిస్వార్థంగా పాలన సాగించిన నాయకత్వానికి ఇచ్చిన గౌరవమని అన్నారు. జగనన్న పాలనపై ప్రజల్లో ఉన్న విశ్వాసం మరోసారి స్పష్టంగా కనిపించిందని వ్యాఖ్యానించారు. నిజాయితీ, నిబద్ధతతో ప్రజల కోసం పాలన సాగించిన నాయకుడిగా జగనన్నను కొనియాడారు. ప్రజల సమస్యలను నేరుగా విని, ఎప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడిగా జగనన్నను అభివర్ణించారు. ప్రజా విశ్వాసాన్ని బాధ్యతగా భావిస్తూ ఆయన గతంలో పాలన సాగించారని తెలిపారు. జగనన్న అవలంబించిన ప్రజాపాలనకు–చంద్రబాబు నాయుడు అనుసరిస్తున్న ప్రజా పాలనకు విధానాలకు మధ్య స్పష్టమైన తేడా ఉందని పేర్కొన్నారు. వైఎస్సార్సీపీ ఎన్నికల మేనిఫెస్టోను ప్రజలతో చేసిన మాటగా భావించి, అధికారంలో ఉన్నప్పుడు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అమలు చేశారని వివరించారు. అభివృద్ధి అంటే ప్రభుత్వ ఆస్తులను ప్రైవేట్ చేతులకు అప్పగించడం కాదని స్పష్టం చేశారు. కూటమి చేస్తున్న మెడికల్ ప్రభుత్వ కళాశాలలను ప్రైవేటీకరణ చేసే ఆలోచనను మానుకోవాలన్నారు. ప్రజా ఆస్తులను ప్రజల సంక్షేమం కోసం ఉపయోగించడమే నిజమైన అభివృద్ధి అని పేర్కొన్నారు. తప్పుడు ప్రచారాన్ని ఎదుర్కొనేందుకు ఎన్నారైల సహకారం ఎంతో కీలకమని తెలిపారు. వాస్తవాలను ఆధారంగా చేసుకుని డిజిటల్ వేదికల ద్వారా ప్రజలకు నిజాలు చేరవేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన యూకే వైఎస్సార్సీపీ ఎన్నారై నేతలకు ఆలూరు సాంబశివారెడ్డి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యుకే వైఎస్సార్సీపీ కన్వీనర్ మరియు ఎన్నారై అఫైర్స్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ చింతా ప్రదీప్, యుకే వైఎస్సార్సీపీ కన్వీనర్ ఓబుల్ రెడ్డి, యుఎస్ వైఎస్సార్సీపీ కన్వీనర్ మని అన్నపు రెడ్డి మరియు యుకే వైఎస్సార్సీపీ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## శానిటేషన్ వర్కర్స్‌పై అక్రమ అరెస్టులను ఖండించండి : సిఐటియు.

**అనంతపురం, మేజర్ న్యూస్ :** గత 42 రోజులు ప్రభుత్వ ఆసుపత్రి మరియు సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రుల్లో పనిచేస్తున్న శానిటేషన్ వర్కర్లు మరియు సూపర్ వైజర్లు శాంతియుతంగా ప్రభుత్వ ఆసుపత్రి ముందు ధర్నా చేస్తున్న ప్రభుత్వానికి కానీ, అధికారులు , పాలకులకు ఏమాత్రం పట్టడం లేదని సిఐటియు నగర కార్యదర్శి ముర్తుజ విమర్శించారు. ఈరోజు ఉదయం అనంతపురం నగరానికి చుట్టూ ఉన్న పలు మండలాల నుండి దాదాపు 200 మంది పైగా పోలీసులను పిలిపించి మహిళల పైన బలవంతంగా దాడి చేసి ఉదయం ఆరు గంటలకే అందరిని అరెస్టు చేయడం పాలకులకు తగదని, వారంతా బలహీనవర్గాలకు చెందిన మహిళలని పాలకులు కనీసం ఈ విషయాన్ని కూడా గమనించకుండా ఉగ్రవాదులను అరెస్టు చేసినట్లు లేదా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న వారిని అరెస్టు చేసినట్లు ఉదయం తమ విధులకు హాజరవుతున్న శానిటేషన్ వర్కర్స్ ను అరెస్టు చేయడం ఏ విధమైన చర్య అని ఈ ప్రభుత్వం కాంట్రాక్టర్లకు ఉపయోగపడే ప్రభుత్వం తప్ప పేదలకు ఉపయోగపడదని దీంతో రుజువు అయిందని తెలిపారు .50 సంవత్సరాలు నిండిన వారందరినీ ఇళ్లకు పంపిస్తే ఇన్ని ఏళ్ళు పనిచేసిన వీరు ఎట్లా బతుకుతారని నిలదీశారు. అరెస్టు చేసిన వారందరినీ బలవంతంగా బుక్క రాయ సముద్రం మండల పోలీస్ స్టేషన్ తరలించి వారిని భయభ్రాంతులకు గురి చేశారని విమర్శించారు. కావున అధికారులు ఈ సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిఐటియు కోరుతున్నదని కావున తక్షణమే తెలిపారు. శానిటేషన్ వర్కర్స్ ను అరెస్టు చేసిన విషయాన్ని తెలుసుకున్న సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఓ .నల్లప్ప మరియు బుక్క రాయ సముద్రం మండల కార్యదర్శి కుల్లాయప్ప పోలీస్ స్టేషన్ వెళ్లి అరెస్ట్ అయినటువంటి మహిళలతో మాట్లాడి ధైర్యం చెప్పారు. అరెస్ట్ అయిన కార్మికులను సిఐటియు నగర ఉపాధ్యక్షులు రామిరెడ్డి గోపాల్ ,ఎస్సీ, ఎస్టీ జాయింట్ కన్వీనర్ సాకే హరి ,ఆజం, జిలాన్ తదితరులు పోలీస్ స్టేషన్ దగ్గరికి వెళ్లి పరామర్శించారు.

# శానిటేషన్ వర్కర్స్ సమస్యను పరిష్కరిస్తాం

## ఆర్డీవో హామీ

**అనంతపురం, మేజర్ న్యూస్ :** నిన్నటి రోజున ప్రభుత్వ ఆసుపత్రిలో జరిగిన సంఘటన దృష్ట్యా శానిటేషన్ వర్కర్లకు సంబంధించిన సమస్యను పరిష్కరించాలని కలెక్టర్ గారి ఆదేశాల మేరకు ఈరోజు స్థానిక ఆర్డిఓ ఆఫీస్ లో ఆర్డీవో సమక్షంలో చర్చలు జరిగాయి. ఈ చర్చలకు సిఐటియు జిల్లా కార్యదర్శి నాగేంద్ర, ముర్తుజ , రామిరెడ్డి, గోపాలు, నాగరాజు ఏటీఎం, నల్లమ్మ, సాకే హరి, సురేష్ తదితరులు కార్మికుల పచ్చాన పాల్గొనగా, రెండవ పట్టణ పోలీస్ ఇన్స్పెక్టర్ శ్రీకాంత్ గారు, శానిటేషన్ వర్కర్స్ కాంట్రాక్టు దక్కించుకున్న ప్రతినిధులు సాయి ,హరి ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ మరియు మల్లికార్జున రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ 50 సంవత్సరాల వయసు నిండినదని బలవంతంగా కార్మికులను పనుల నుండి పంపించడం గతంలో ఎప్పుడు లేదని ఈసారి మాత్రం కొత్తగా కాంట్రాక్టు దక్కించుకున్న భాస్కర్ నాయుడు అయినటువంటి వారు బలవంతంగా కార్మికులను ఇంటికి పంపిస్తున్నారని ఇది మంచి పద్ధతి కాదని కోరారు. అదేవిధంగా సూపర్వైజర్లకు డిగ్రీ చదువు ఉండాలని నిబంధన పెట్టడం గతంలో లేదని ఈసారి ఈ నిబంధన తీసుకొని వీరిని కూడా ఇంటికి పంపిస్తున్నారని తెలిపారు .కావున అధికారులు



కార్మికులకు న్యాయం చేయాలని కోరారు. అధికారులు స్పందిస్తూ తొందరలోనే కాంట్రాక్టర్ ని పిలిపించి ఈ సమస్యను పరిష్కరిస్తామని అంతదాకా శాంతియుతంగా మీరు ఆందోళన చేసుకోవచ్చని పనులకు ఆటంకం కలిగించవద్దని తెలిపారు. కాంట్రాక్టర్ తో మాట్లాడే దాకా కొత్తవారిని పనిలోకి తీసుకోవద్దని ప్రతినిధులకు చెప్పారు . కార్మికులు మాట్లాడుతూ కరోనా టైంలో ప్రాణాలను పణంగా పెట్టి పనిచేసిన వారిని ఇప్పుడు పంపించడం సమంజసం కాదని కోరారు. ఆర్డిఓ గారు స్పందిస్తూ నేను మీ సమస్యలన్నిటినీ వీలైనంత తొందరలో మాట్లాడి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

## వివాహ వేడుకలకు హాజరైన కెపి



**బొమ్మనహాళ్, మేజర్ న్యూస్ :** రాయదుర్గం మార్కెట్ యార్డ్ చైర్మన్ గుడిసెలపల్లి హను మంతు రెడ్డి అన్న కూతురు వివాహానికి రాయదుర్గం శాసన సభ్యులు కాలువ శ్రీనివాస్ తో పాటు బొమ్మనహాళ్ మండలం దర్గా హొన్నూర్ పంచాయతీకి చెందిన కెపి వన్నూరు స్వామి హాజరై వధూవరు లను ఆశీర్వదించారు. అక్షింతలు వేసి శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కేపీ వన్నూరు స్వామి, మొండి చెన్నప్ప, బసప్ప తదితర నాయకులు వివాహ వేడుకల్లో పాల్గొన్నారు.

## మండలంలో మాజీ ఎమ్మెల్యే సుడిగాలి పర్యటన



**పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్:** పుట్టపర్తి మండల పరిధిలోని పలు గ్రామాల్లో మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి ఆదివారం పలు గ్రామాల్లో సుడిగాలి పర్యటన నిర్వహించారు. ఇందులో భాగంగా పుట్టపర్తి మండల పరిధిలోని ఇటీవల బైక్ ప్రమాదంలో మృతి చెందిన గౌష్ పీర, చాకల మహేష్, కుటుంబాలకు వెళ్లి పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. అనంతరం అదే గ్రామంలో రోషన్ మోకాళ్ళ శస్త్ర చికిత్స చేయించుకుని ఇంటికి వచ్చిన సందర్భంగా ఆయనను పరామర్శించారు. పెదపల్లి ఎస్సీ కాలనీలో రంగప్ప రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయం తెలుసుకొని వారి ఇంటి వద్దకు వెళ్లి ప రామర్శించారు. అనంతరం మండల పరిధిలోని కోట్లపల్లి ఎస్సీ కాలనీలో వెట్టికిష్టప్ప అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యలను, అదే గ్రామానికి చెందిన శివ అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకొని పరామర్శించారు. శంకరప్ప కుమారుడు నరసింహమూర్తి బైక్ ప్రమాదంలో మృతి చెందిన విషయం తెలుసుకొని వారి ఇంటి దగ్గరికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం నిడిమామిడి పంచాయతీ పరిధిలోని కత్తి వారి పల్లి గ్రామానికి చెందిన బాబయ్య ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. దండువారి పల్లి గ్రామానికి చెందిన రాజారెడ్డి, దండువారిపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ చెన్నయ్య కుమార్తె శ్వేత మృతి చెందిన విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యుల పరామర్శించారు. ఈగల దుబ్బన్న గారి నాగమ్మ మృతి చెందిన విషయం తెలుసుకుని కుటుంబ సభ్యుల్ని పరామర్శించారు. అనంతరం నిడిమామిడి గ్రామానికి చెందిన అశ్వత్ రెడ్డి మృతదేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన వెంట ఎంపీపీ ఏవి రమణారెడ్డి, పెదపల్లి సర్పంచ్ మంగలి బాయీ , తిరుపాల్ నాయక్, గంగాధర్, వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్, రవి నాయక్, మాబు సాబ్, కేశప్ప, రామచంద్ర రెడ్డి, వైఎస్ఆర్సిపి కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.



## ఉప్పర కార్పొరేషన్ డైరెక్టర్ ఆనంద రాజు జన్మదిన వేడుకలు

**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కనేకల్ మండలానికి చెందిన రాష్ట్ర ఉప్పర కార్పొరేషన్ డైరెక్టర్ మరియు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు క్లస్టర్ ఇంచార్జ్ ఆనంద్ రాజు జన్మదిన వేడుకలను తెదేపా నాయకుల మధ్య ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా కేక్ కట్ చేసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చెరువు సంఘం అధ్యక్షులు బిటి రమేష్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ సభ్యుల మధ్య జన్మదిన వేడుకలు జరుపుకుంటున్న రాష్ట్ర ఉప్పర కార్పొరేషన్ డైరెక్టర్ ఆనందరాజు తెలుగుదేశం పార్టీకి ఎనలేని సేవలు చేశారని కొనియాడారు. సున్నిత మనసుతో ఎవ్వరిని నొప్పించకుండా చాకచక్యంగా సమస్యలను పరిష్కరిస్తూ తెలుగుదేశం పార్టీ క్యాడర్ను బలోపేతం చేస్తూ ముందుకు వెళ్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మాజీ కన్వీనర్ కలేకుర్తి లాలెప్ప, రైస్ మిల్లు నాగప్ప, ఉప్పర వన్నూరు స్వామి, వన్నూరు స్వామి తదితరులు పాల్గొన్నారు.



## ఐ టిడిపి కోఆర్డినేటర్ లోకేష్ ను పరామర్శించిన టీడీపీ యువ నాయకులు

**జితేంద్ర గౌడ, నాగిరెడ్డిపల్లి సర్పంచ్ సందీప్ కుమార్**


**బ్రహ్మసముద్రం, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ ఐ టీడీపీ మండల కోఆర్డినేటర్ లోకేష్ కు పది రోజుల క్రితం రోడ్డు ప్రమాదం జరిగి, హాస్పిటల్ లో చికిత్స అనంతరం ఇంటికి చేరుకొన్నారు. విషయం ఆదివారం తెలుసుకున్న టీడీపీ యువ నాయకులు కె ఎల్ జితేంద్ర గౌడ నాగిరెడ్డిపల్లి సర్పంచ్ కె సందీప్ కుమార్ లు, ఐటీడీపి కార్యకర్త లోకేష్ ని ఇంటికి వెళ్లి పరామర్శించారు. లోకేష్ కుటుంబ సభ్యులకు ధైర్యంగా ఉండాలని తెలుగుదేశం పార్టీ ఎల్లవేళలా మీకు మీ కుటుంబానికి అండగా ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మసముద్రం సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ మాజీ సింగిల్ విండో అధ్యక్షులు కె కేశవరెడ్డి, బ్రహ్మసముద్రం హై స్కూల్ కమిటీ చైర్మన్ అల్లాభాకాష్, నాగిరెడ్డిపల్లి, స్కూల్ కమిటీ చేర్మెన్ మల్లికార్జున, తదితరులు పాల్గొన్నారు.



## జైభీమ్ రావ్ భారత్ పార్టీ కమిటీల నియామకం

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** జైభీమ్ రావ్ భారత్ పార్టీలో చేరిక, నూతన కమిటీ సభ్యుల నియామకం ఆదివారం నగరంలోని జిల్లా పార్టీ కార్యాలయంలో మహిళా జిల్లా అధ్యక్షురాలు, గంట సరస్వతి ఉపాధ్యక్షురాలు పామిడి లక్ష్మి అధ్యక్షతన నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు రామప్ప నాయక్ ముఖ్యఅతిథిగా హాజరై, నూతనంగా పార్టీలో చేరిన సభ్యులకు పార్టీ కండువా వేసి సాదరంగా ఆహ్వానించారు. ఈసందర్భంగా పార్టీ జిల్లా కమిటీ , మండల కమిటీలను నియమించారు.గుంతకల్ మండల అధ్యక్షులు రోషన్ కుమార్, గార్లదిన్నె మండల అధ్యక్షురాలు చిన్నపామిడి మండల అధ్యక్షులు ఎం. సాయి,మహిళా జిల్లా గౌరవ అధ్యక్షురాలు ధనలక్ష్మి,మహిళా జిల్లా కార్యదర్శి ముంతాజ్ జిల్లాలో పార్టీ బలోపేతానికి, అంబేద్కర్ ఆశయాలు, జడ శ్రావణ్ కుమార్ సాధన కోసం నూతనంగా బాధ్యతలు స్వీకరించిన నేతలంతా కృషి చేయాలని జిల్లా అధ్యక్షులు రామప్ప నాయక్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జైభీమ్ రావ్ భారత పార్టీ జిల్లా కో కన్వీనర్ కురుబ నారాయణ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు





## ఘనంగా రాధాస్వామి సత్సంగం

### రక్తదాన శిబిరంలో పాల్గొన్న సద్గురు బాబా రాంసింగ్ జి

**కంబదూరు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని గుద్దెళ్ళ గ్రామంలో రాధాస్వామి సత్సంగం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాధాస్వామి పీఠాధిపతులు సంత్ సద్గురు బాబా సింగ్ జి మహారాజ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అనంతరం సోమ్ అజైబ్ కృప ఆశ్రమం చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో మహా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసి సత్సంగంలో పాల్గొన్నారు. రాధాస్వామి భక్తాదులు రక్తదానం, పూల మొక్కలు, తదితర మొక్కలను రహదారులకు ఇరువైపున నాటడానికి భక్తాదులు మొక్కలను అందజేశారు. ఈ సందర్భంగా సద్గురు బాబా రాంసింగ్ జి మహదేవ్ మాట్లాడుతూ ఆధ్యాత్మిక చింతనతోనే ప్రజలకు ప్రశాంతిని కలిగిస్తుందని, సన్మార్గంలో ప్రతి మనిషి చేరి, మానవుని యొక్క అహాన్ని దూరం చేసుకోవడానికి ప్రతి ఒక్కరూ సత్సంగంలో పాల్గొనాలని భక్తాదులకు రాధాస్వామి పీఠాధిపతులు పిలుపునిచ్చారు. ఆధ్యాత్మిక సన్నిధిలో పాల్గొనడంతో ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, మనిషి యొక్క సద్గుణాలతో మెలగవచ్చని, ప్రతి మనిషి ఆధ్యాత్మిక చింతనతోనే వారి జీవితాన్ని గడపాలని రాధాస్వామి భక్తాదులకు బాబాజీ ఉపన్యాసంతో భక్తాదులను ఆధ్యాత్మిక చింతన వైపు తీసుకెళ్లారు. అనంతరం భక్తాదులు ప్రజలతో మమేయకమై సామాజిక సేవా కార్యక్రమాలలో పాల్గొనడం ఇది శుభ పరిణామం అని బాబాజీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కంబాల తిమ్మారెడ్డి, కళ్యాణ దుర్గం చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు, జస్వంత్ కుమార్, కోశాధికారి, నిఖిల్ ఇండియన్ రెడ్ క్రాస్ సంస్థ వైద్యులు, రాధాస్వామి, భక్తాదులు రెడ్ క్రాస్ సిబ్బంది ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సెమీ క్రిస్మస్ (స్త్రీలు) వేడుకలు

### ప్రత్యేక ప్రార్థనలు చేసిన పాస్టర్ కేతురా రాణి, పాస్టర్ జేమ్స్



**కంబదూరు, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని సి అండ్ ఐ జి మిషన్ చర్చ్ లో ఘనంగా సెమీ క్రిస్మస్ (స్త్రీలు) వేడుకలు నిర్వహించి బైబిల్ లోని యేసుక్రీస్తు ప్రేమ, దయ, కరుణ వాక్యము గురించి వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిడిపి నాయకులు మాజీ సర్పంచ్ గాజుల శ్రీరాములు, తలారి ఎర్రి స్వామి గ్రామ కమిటీ అధ్యక్షుడు గాజుల మారుతి, మాజీ లీడ్ క్యాప్ డైరెక్టర్ అవుల తిప్పే స్వామి, హనుమంత రాయుడు, మార్కెట్ యార్డ్ బాగేపల్లి రాజు హాజరయ్యారు. వీరికి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఒంటరి మహిళలకు అనాథలకు భీదలకు బట్టలు పంపిణీ చేశారు. అతిథులను, నాయకులను, క్రిస్టియన్ సంఘం తరపున సన్మానం చేశారు. పెద్దలు డికెన్ బోర్డు సభ్యులు స్త్రీలు సమాజం, సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ ఏసురత్నం, జాయింట్ సెక్రెటరీ ఎస్ ఆంటోనీ, ట్రెజరర్ ఎం దేవకుమార్, జాయింట్ సెక్రెటరీ డెక్కన్ నెంబర్ మత్తయ్య, డేవిడ్ హనోకు తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్సిపి నాయకులు తరలిరండి



**బొమ్మనహాళ్, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అనంతపురం జిల్లాలో చేపట్టిన కోటి సంతకాల సేకరణ దిగ్విజయంగా ముగిసిందని. రేపు అనంతపురంలో జరిగే బైక్ ర్యాలీకి తరలిరావాలని బొమ్మనహాళ్ మండలం వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ ఆర్ రామాంజనేయులు పిలుపునిచ్చారు. ఈ మహాయజ్ఞంలో భాగస్వాములైన వైఎస్ ఆర్సీపీ కార్యకర్తలు, నాయకులు, ప్రజాప్రతినిధులకు అభినందనలు. సంతకాల ప్రతులతో ఈ నెల 15వ తేదీన అనంతపురంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించనున్నాము. సోమవారం ఉదయం 10 గంటలకు అనంతపురంలోని రెండో రోడ్డులో ఉన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయం వద్ద నుంచి ఫ్లై ఓవర్, టవర్ క్లాక్, సప్తగిరి సర్కిల్, పాతూరు మీదుగా బుక్కరాయ సముద్రంలోని దివంగత డాక్టర్ వైఎస్ఆర్ విగ్రహం వరకు బైక్ ర్యాలీ కొనసాగుతుందని ఆయన తెలిపారు. మండలంలో ఉన్న ఎంపీపీలు జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, మాజీ కన్వీనర్, సర్పంచులు, అనుబంధ విభాగాల కమిటీ అధ్యక్షులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు అభిమానులు ప్రతి ఒక్కరిని పేరుపేరునా మనస్ఫూర్తిగా ఆహ్వానిస్తున్నాము, వచ్చి ఈ కార్యక్రమం విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## పారిశుద్ధ్య కార్మికులను తొలగిస్తున్న పట్టించుకోరా ?

### - ఎమ్మార్పీఎస్ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ బిసిఆర్ దాస్

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** జిల్లా సర్వజన ఆస్పత్రిలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులను ఏజెన్సీ కాంట్రాక్టర్ ఇష్టానుసారంగా తొలగిస్తామని బెదిరింపులు పాల్పడుతుంటే.. పరిస్థితిని చక్క దిద్దాల్సిన .. ఆసుపత్రి సూపరిడెంట్,ఉన్నతాధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరైనది కాదని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్, జిల్లా ఎస్సీ,ఎస్టి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బిసి అర్ దాస్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎన్నో ఏళ్లగా పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులు .. 50 సంవత్సరాలు నిండిన వాళ్లని తొలగిస్తామని చెప్పడంతో.. పలువురు కార్మికులు ఆత్మహత్యయత్నానికి పాల్పడడం దారుణమని, ప్రభుత్వ జీవోలు, చట్టాలు ఏజెన్సీలకు, కాంట్రాక్టర్లు పట్టించుకోకుండా కార్మికులను ఇబ్బందులకు గురి చేయడం అన్యాయమని తెలిపారు. పరిశుద్ధ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సోమవారం జిల్లా సర్వజన ఆస్పత్రిని ముట్టడిస్తామని దాస్ హెచ్చరించారు.

## వైసిపి రాష్ట్ర పబ్లిసిటీవింగ్ కార్యదర్శిగా గుర్రంలింగప్ప



**కుందుర్పి, మేజర్ న్యూస్ :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పబ్లిక్ సిటీవింగ్ రాష్ట్రకార్యదర్శిగా మండలానికి చెందిన గుర్రంలింగప్పను పార్టీ అధిష్టానం నియమించింది. మండలపరిధిలోని తెనగల్లుగ్రామానికి చెందిన లింగప్ప కుటుంబంలో 2006నుండి2011వరకు సర్పంచిగా సేవలందించారు. పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పనిచేస్తున్న లింగప్ప 2015 నుండి 2017 వరకు వైయస్సార్సీపి ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శిగా, పనిచేశారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక 2023లో కళ్యాణదుర్గం మార్కెట్ యార్డు డైరెక్టర్ గా పదవిబాధ్యతలు అప్పగించారు.పార్టీకార్యకర్తల కోసం,పార్టీఅభివృద్ధి కోసం,నిజాయితీగా కష్టపడుతూ పనిచేస్తున్న లింగప్ప సేవలను గుర్తించిన వైసిపినాయకత్వం రాష్ట్రపబ్లిసిటీవింగ్ లో చోటు కల్పించింది. గ్రామస్థాయి నుండి అంచలంచెలుగా ఎదుగుతూ రాష్ట్రస్థాయి నాయకత్వంలో లింగప్ప చోటు సంపాదించడంపట్ల అనేకమంది వైసిపి నాయకులు,వైసీపీ ప్రజాసంఘాలనాయకులు, కార్యకర్తలు హర్షంవ్యక్తం చేశారు. గుర్రంలింగప్ప రాష్ట్రపబ్లిక్ సిటీవింగ్ కార్యదర్శిగా ఎంపికకు సహకరించిన కళ్యాణదుర్గం సమన్వయకర్త తలారిరంగయ్య,జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, మండల, తాలూకా నాయకులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ నాయకులు తనకు అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తూ పార్టీఅభివృద్ధికి కృషి చేస్తానన్నారు.

### జిల్లా పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో

## 16న ప్రీ క్రిస్మస్ వేడుకలు

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** జిల్లా పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 16న అనంతపురం రూరల్ మండలం రాచాను పల్లి గ్రామంలోని యేసు కృప మందిరం గ్రౌండ్స్ లో ఉదయం 9:30 గంటల నుండి ప్రీ క్రిస్మస్ వేడుకలను నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు పాస్టర్ నెహెమ్యా నాగరాజు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ప్రీ క్రిస్మస్ వేడుకలకు ముఖ్య వక్తలుగా హొసన్న మినిస్ట్రీస్ గోరంట్ల (గుంటూరు) నుండి పాస్టర్ అబ్రహం హాజరై ఏసుక్రీస్తు సందేశాన్ని తెలియజేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లాలోని ప్రముఖ రాజకీయ నాయకులు, అధికారులు హాజరవుతారని నాగరాజు తెలియజేశారు.

### గిరిజన సమస్యలను

## పరిష్కరించకపోతే కలెక్టరేట్లను ముట్టడిస్తాం

### - జీపిఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గర్మా మల్లికార్జున నాయక్



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** గిరిజనుల సమస్యలు పరిష్కారం చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల కలెక్టరేట్ల ముట్టడిని నిర్వహిస్తామని జిపిఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గర్మ మల్లికార్జున నాయక్ ఆదివారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. గిరిజనుల జాబితాలో ఇతర కులాలను చేరిస్తే రాష్ట్రంలో ఆందోళనలు చేపడతామని,పెరిగిన గిరిజన జనాభాకు అనుగుణంగా గిరిజనుల రిజర్వేషన్ శాతం 6% నుండి 12% కి పెంచాలని మల్లికార్జున నాయక్ డిమాండ్ చేశారు. గిరిజన తండాలలో,గ్రామాలలో ప్రత్యేక బడ్జెట్ కేటాయించి తండాల అభివృద్ధికి పాటుపడేలా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని,అనంతపురం జిల్లా గిరిజన సంక్షేమ శాఖను ప్రక్షాళన చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రతి ఏటా నిర్వహించే సంత్ శ్రీ సేవాలాల్ మహారాజు ఉత్సవాలకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించి రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించి సెలవు దినంగా ప్రకటించాలని మల్లికార్జున నాయక్ డిమాండ్ చేశారు. గిరిజన ప్రభుత్వ ఉద్యోగస్తులకు రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించి, ప్రమోషన్లలో రిజర్వేషన్ కల్పించాలనీ,ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో స్టేషన్ బెయిలు రద్దు చేసి, బెయిలబుల్ సెక్షన్ చట్టం అమలు చేయాలనీ మల్లికార్జున నాయక్ డిమాండ్ చేశారు.



## రాష్ట్ర వాల్మీకి ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో...
# రాష్ట్ర వాల్మీకి సంఘాల రౌండ్‌టేబుల్ సమావేశం

**అనంతపురం కార్పొరేషన్ మేజర్ న్యూస్:** అనంతపురం రుద్రంపేట వాల్మీకి కమ్యూనిటీ హాల్ లో నిర్వహించిన రాష్ట్ర వాల్మీకి సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేశారు. వాల్మీకి ఎస్టీ పునరుద్ధరణ అంశం పై ఎంపీ లు అంబికా లక్ష్మీ నారాయణ, బస్తీ నాగరాజు,డీకే అరుణ మాట్లాడడం శుభపరిణామం. నంద్యాల పార్లమెంట్ సభ్యులు బైరెడ్డి శబరి పార్లమెంట్ లో ప్రైవేట్ బిల్లు పెట్టిన సందర్భంగా అన్ని పార్టీ ఎంపీ ల మద్దతు కూడగట్టడం లో భాగంగా అన్ని సంఘాలు వారి వారి జిల్లాల్లో పనిచేయాలని, అన్ని సంఘాలు సంయుక్తంగా పని చేయాలని అవసరమైతే డిల్లీ వెళ్లి ఉద్యమించవలసి అవసరమున్నది అని వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో బిల్లు చర్చ కు వచ్చే అవకాశం ఉన్నందున ఆలోపు రాష్ట్రం లోని అన్ని జిల్లాల్లో సమావేశాలు నిర్వహించి జేఏసీ గా ఏర్పడి ఉద్యమించాలని చర్చించడం జరిగింది. కార్యక్రమంలో రాష్ట్ర వాల్మీకి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు గంగాధర్,ప్రధాన కార్యదర్శి లక్ష్మి నారాయణ, ఎంబివిఎస్ నాయకులు జక్కుల శ్రీనివాస్,ఏబీవీఎస్ నాయకులు కేశవ, బివిఎస్ నాయకులు అంజి, రామంజి,ఆంధ్రప్రదేశ్ వాల్మీకి సంఘం నాయకులు ఈశ్వరయ్య ఉద్యోగ సంఘం జిల్లా అధ్యక్షులు సుధాకర్ రాష్ట్ర నాయకులు శివయ్య,జగదీశ్,వెంకటేష్,రమణ ఓబులేసు ,రమణ , అడ్వకేట్ లు భాస్కర్ రాయుడు,బ్రహ్మయ్య,రాఘవ వివిధ జిల్లాల నాయకులు పాల్గొన్నారు.



# కల్లుమడి నల్లలమ్మ జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రావణిశ్రీ

**శింగనమల,మేజర్ న్యూస్ :** శింగనమల మండలం కల్లుమడి గ్రామంలో వెలసిన శ్రీ నల్లలమ్మ అమ్మవారి జాతర మహెూత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నల్లలమ్మ తల్లి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలు,రైతులు సుఖ,సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. జాతరలో అందరిని ఎమ్మెల్యే ఆత్మీయగా మాట్లాడించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ మారుతీ నాయుడు,ఆయకట్టు ఛైర్మేన్ బోయ సత్యనారాయణ,సింగిల్ విండో అధ్యక్షుడు గుర్రం లక్ష్మి నారాయణ,నాయకులు అనిల్ కుమార్ యాదవ్ ,బండి పరుశురామ్ ,గుత్తా ఆదినారాయణ,ఓబిరెడ్డి మరియు టిడీపి నాయకులు,కార్యకర్తలు,ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదం మృతుల కుటుంబాలకు జనసేన నాయకులు ఆర్థిక సహాయం



**నల్లమాడ, మేజర్ న్యూస్ :** మండల కేంద్రానికి ఇరువురు ఇటీవల గోపేపల్లి గ్రామం వద్ద ద్విచక్ర వాహనంలో వెళ్లి రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన జన సేన పార్టీ కార్యకర్తలు అరుణ్ కుమార్, లక్ష్మణ్ సాయి కుటుంబాలకు జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్దుల్ ఒక్కో కుటుం బానికి పదివేల రూపా యలు చొప్పున ఆర్థిక సాయం అందించి నట్లు నాయకులు తెలిపారు. జనసేన కుటుంబాలకు ఏ కుటుంబాలకు అవసరం వచ్చినా ఏ కష్టం వచ్చినా మాన జనసేన పార్టీ అండగా ఉంటుందని హామీ ఇస్తూ ఆ కుటుంబాలని ఓదార్చడం జరిగింది. ఈ కార్యక్రమంలో నల్లమాడ మండల అధ్యక్షుడు మహేష్, వంశి, పవన్ కళ్యాణ్, మణిపురం చంద్ర,రాయల్ సూరి తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ పరిరక్షణ
# అందరి బాధ్యత

**- వాక్ స్వాతంత్రాన్ని,లౌకికత్వాన్ని కాపాడుకోవాలి**

**రిటైర్డ్ జడ్జి జస్టిస్ కె.చంద్రు**



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అదేవిధంగా రాజ్యాంగం కల్పిస్తున్న వాక్ స్వాతంత్రాన్ని,లౌకికత్వాన్ని కూడా కాపాడుకోవాలని మద్రాస్ హైకోర్టు రిటైర్డ్ జడ్జి జస్టిస్ కె.చంద్రు తెలియజేశారు.జన విజ్ఞాన వేదిక, ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఆదివారం ఆర్ట్స్ కాలేజ్ డ్రామా హాలలో బార్ కౌన్సిల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు పి.గురు ప్రసాద్ అధ్యక్షతన "రాజ్యాంగ పరిరక్షణ" సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన జస్టిస్ కె చంద్రు హాజరై మాట్లాడుతూ ఇంక్విలాబ్ జిందాబాద్ అనేది స్వాతంత్ర ఉద్యమంలో ఎంతో ప్రాధాన్యత కలిగిన స్లోగన్.బ్రిటిష్ వాళ్ళ నుండి స్వాతంత్రం పొందడానికి భారతీయులను ఎంతో ఉత్తేజపరిచిన ఈ వాక్యం పలికిన ఒక వ్యక్తికి ఐదు సంవత్సరాలపాటు జైలు శిక్ష విధించడం చూస్తే మనము ఎటువంటి పరిస్థితుల్లో ఉన్నామో అర్థమవుతుందని అన్నారు. నేడు దేశంలోని ప్రజలు ఎటువంటి బట్ట కట్టాలి,తిండి ఏమి తినాలి వంటి విషయాన్ని కూడా పాలకులు నిర్ణయించే నిర్ణయించే స్థాయికి వచ్చిందని దీన్ని బట్టి చూస్తే మానవుని వ్యక్తిగత స్వేచ్ఛను హరించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. దేశంలో ప్రజల సమస్యలను గాలి వదిలేసి ప్రభుత్వ సంస్థల పేర్లను మార్చే ప్రయత్నంలో ఉన్నారన్నారు.అందులో భాగంగానే మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టం పేరును పూజ్య బాపు రోజ్ గార్ యోజనగా మార్చేందుకు బిల్లు ప్రవేశ పెట్టారన్నారు.గాంధీ, నెహ్రూ పేర్లు మోడీ,అమిత్ షాలకు ఇష్టం లేదన్నారు.నెహ్రూ లైబ్రరీని ప్రధాన మంత్రి లైబ్రరీగా,ఔరంగాబాద్ ను శంబాజీ నగర్ గా,ఇస్లామిక్ నగర్ ను ఈశ్వర్ నగర్ గా మారుస్తున్నారని,ఉన్న పేర్లను తీసేసి కొత్త పేర్లు పెట్టాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు. గతంలో ఎప్పుడూ లేనట్టు వందేమాతరాన్ని కూడా రాజకీయం చేస్తున్నారన్నారు.దేశంలో బిజెపి అతి సంపన్న పార్టీ అని,రూ.10,070 కోట్లు అధికారికంగా కలిగి ఉందన్నారు.ఆ డబ్బు కార్పొరేట్ల నుండి ఎలక్ట్రోరల్ బాండ్ల రూపంలో వచ్చిందని,ఆ బాండ్లు రాజ్యాంగ విరుద్ధమని,అక్రమమని సుప్రీం కోర్టు చెప్పిందని,బిజెపి ఆ డబ్బును తిరిగి ఇవ్వకుండా ఎందుకు తన దగ్గర పెట్టుకుందో చెప్పాలని ప్రశ్నించారు.ఈడిని ఉపయోగించుకుని తమ వ్యతిరేక పార్టీల నాయకులపై కేసులు పెడుతున్నారని,ఉపా చట్టాన్ని కూడా తమకు అనుకూలంగా వాడుకుంటున్నారని అన్నారు. రాజ్యాంగ సంస్థలను అడ్డంపెట్టుకుని అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారని రాజ్యాంగాన్ని, లౌకికతత్వాన్ని రక్షించుకోవాలంటే ఆ శక్తులను అధికారం నుండి తప్పించాలన్నారు. దళితుడైన భారత ప్రధాన న్యాయమూర్తి గవాయ్ పై బూటు విసిరిన లాయర్ ను కనీసం అరెస్ట్ కూడా చేయలేదన్నారు.న్యాయ వ్యవస్థ కూడా పెద్ద ప్రమాదంలో పడిందని, న్యాయ వ్యవస్థను రక్షించుకోకపోతే సరైన న్యాయం దక్కదన్నారు. రాజ్యాంగ విలువలను, లౌకికతత్వాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ గేయానంద్ ఐలు జాతీయ కార్యదర్శి నర్రా శ్రీనివాసరావు మానవ హక్కుల వేదిక రాష్ట్ర నాయకులు ఎ.చంద్రశేఖర్,ప్రముఖ కార్డియాలజిస్ట్ వంశీకృష్ణ,జెవివి రాష్ట్ర కమిటీ సభ్యులు డాక్టర్ పి. ప్రసూన,డాక్టర్ హేమలత నరసింహులు,వెంకటటస్వామి ఐలు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వీరమాసప్ప,సతీష్ జెవివి జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కె.పి.చిత్తప్ప,కె.వీరరాజు జిల్లా నాయకులు సాకే భాస్కర్,మహమ్మద్ జిలాన్ నగర అధ్యక్ష కార్యదర్శులు తిరుపాల్,ప్రసాద్ రెడ్డి రామిరెడ్డి ఐలు నాయకులు సూర్యచంద్ర,ప్రసాద్,వంశీ తదితరులు పాల్గొన్నారు.



# ఉద్యోగుల క్రికెట్ విజేత గుంతకల్ రైల్వే ఇంజనీర్స్ జట్టు

**రైల్వే ఇంజనీర్స్ సూపర్ విక్టరీ**

**హెూరాహెూరీ పోరులో రైల్వే ఇంజనీర్స్**

**8 పరుగులతో విజయం**

**మ్యాన్ అఫ్ ద మ్యాచ్ రమేష్**

**బెస్ట్ బౌలర్ అశోక్, బెస్ట్ బ్యాటర్ నాగరాజు**



**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిది:** ఉద్యోగులకు క్రికెట్ పోటీలు ప్రత్యేకంగా నిర్వహించడం జిల్లాలో ఒక మంచి వాతావరణం తీసుకురావడానికి ఉద్యోగుల ఐక్యతకు ఎంతగానో ఉపయోగపడుతుందని గుంతకల్ రైల్వే డిఎస్టి ఈగోపికృష్ణ యాదవ్ అన్నారు అనంతపురం జిల్లా వ్యాప్తంగా 20 జట్లు ఉద్యోగులు టోర్నమెంట్లో పాల్గొనడం ఆడడం అంటే ఉద్యోగులకు ఆటవిడుపుగా ఉపయోగపడుతుందని గోపికృష్ణ యాదవ్ అన్నారు. అనంతపురం జిల్లా వెటర్న్స్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అనంతపురం ఆర్డిటి క్రీడా మైదానం నందు ఫాదర్ ఫెర్రర్ ఉద్యోగస్తుల క్రికెట్ టోర్నమెంట్ ముగింపు సభ బహుమతులు ప్రధాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి మచ్చా రామలింగారెడ్డి రాష్ట్ర అధ్యక్షులు ఏపీ వెట్రల్ క్రికెటర్ అసోసియేషన్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గుంతకల్ రైల్వే డిపార్ట్మెంట్ కు చెందిన గోపి కృష్ణ యాదవ్ డి ఎస్ టి ఈ బి వెంకటేశ్వర్లు ఏ డి ఎస్ టి ఈ జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి యుగంధర్ వెటర్న్స్ క్రికెట్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ విజయరాజు జాయింట్ సెక్రెటరీ శ్రీధర్ సిసిఎస్ సిఐ జైపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మచ్చా రామలింగారెడ్డి మాట్లాడుతూ.. జిల్లాలో గత 30 సంవత్సరాలుగా ఉద్యోగస్తులకు ప్రత్యేక క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం వల్ల ఉద్యోగుల్లో క్రీడా స్ఫూర్తి ఐక్యతకు ఉపయోగపడుతున్నాయన్నారు. ఇది ప్రతి ఏడాది ఇదే విధంగా నిర్వహించి ఉద్యోగులు అందరూ ఒక వేదిక మీదకు రావడానికి ఎల్లప్పుడూ కృషి చేయాలని మచ్చారాంలింగారెడ్డి అన్నారు. సభ అనంతరం విజేతలకు విన్నర్స్ జట్టుకు గుంతకల్ రైల్వేస్ ఇంజనీరింగ్ జట్టుకు మచ్చా రామలింగారెడ్డి ట్రోఫీ అందజేశారు రన్నర్స్ జట్టు పోలీస్ అనంతపురం పోలీస్ జట్టుకు గుంతకల్ రైల్వే డిపార్ట్మెంట్ కు చెందిన గోపికృష్ణ యాదవ్ బహుమతులు అందజేశారు. ఇతర బహుమతులు యుగంధర్ గుంతకల్ రైల్వే కు చెందిన వెంకటేశ్వర్లు ప్రత్యేక బహుమతులను అందజేశారు.

ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ ఉద్యోగస్తుల క్రికెట్ టోర్నీ 2025 విజేతగా రైల్వే ఇంజనీర్ జట్టు నిలిచింది. హెూరాహెూరీగా జరిగిన మ్యాచ్ లో రైల్వే ఇంజనీర్స్ అనంతపురం పోలీసు లపై 8 పరుగులతో సూపర్ విక్టరీని నమోదు చేసింది. ఆంధ్రప్రదేశ్ వెటరన్స్ క్రికెట్ అసోసియేషన్, ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ డెవలప్మెంట్ ట్రస్ట్ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ ఉద్యోగుల క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ లు ఆదివారం అనంత క్రీడా మైదానంలో రైల్వే ఇంజనీర్స్, అనంతపురం పోలీస్ మధ్య జరిగిన మ్యాచ్ లో రైల్వే ఇంజనీర్స్ జట్టు 8 పరుగులతో అనంతపురం పోలీసుల పై విజయం సాధించి ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ ఎంప్లాయిస్ క్రికెట్ టోర్నీ విజేతగా నిలిచింది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న రైల్వే ఇంజనీర్స్ 20 ఓవర్లలో 179/7 పరుగులు సాధించారు రైల్వే ఇంజనీర్స్ ఓపెనర్ ఓపెనర్లు తేజ (54) నాగరాజు (43) చక్కటి సుభారాంబాన్ని అందించారు. రమేష్ (34), శివ (25), పరుగులు సాధించారు. అనంతపురం పోలీస్ బౌలర్లు షఫీ 3 వికెట్లు, వర్ధన్ ప్రభు చెరో ఒక్కొక వికెట్ పడగొట్టారు. అనంతపురం పోలీసు జట్టు జట్టు 19.3 ఓవర్లలో 171 పరుగులకు ఆలౌట్ అయింది అనంతపురం పోలీస్ బ్యాటర్లు వర్ధన్ (77) ప్రభు (42) చివరి దాకా పోరాడిన పోలీస్ జట్టు విజయం సాధించలేకపోయింది రైల్వే ఇంజనీర్స్ బౌలర్లు శ్రీధర్ 2, అశోక్ 2, రమేష్ 2 శివ 2 వికెట్లు తీసుకున్నారు. ఫాదర్ ఫెర్రర్ క్రికెట్ టోర్నీ ఫైనల్ లో మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ గా రమేష్, బెస్ట్ బౌలర్ గా అశోక్, బెస్ట్ బ్యాటర్ గా నాగరాజు నిలిచారు.